

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## ఉదయగిరిలో 16 మంది ఉపాధి హామీ సిబ్బంది పై వేటు



**ఉదయగిరి, మార్చి 18, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరి మండలం ఉపాధి హామీ పథకం మంగళవారం సామాజిక తనిఖీలో భాగంగా ప్రజా వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.37.80 లక్షల రికవరికి డ్వామాపీడీ గంగాభవాని ఆదేశించారు. దీంతో పాటు రూ.93 లక్షల విలువ చేసే రికార్డులు మాయం అవడంపై సంబంధిత సిబ్బందిపై పోలీసు కేసు నమోదు చేస్తామన్నారు. అవినీతి రికార్డులు మాయం ఆలస్యంపై ఏపీవో తో సహా తొమ్మిది మంది ఫీల్డ్ అసిస్టెంట్లు ముగ్గురు టెక్నికల్ అసిస్టెంట్లను ఇద్దరు కంప్యూటర్ ఆపరేటర్లను ఒక ఈసీని సస్పెండ్ చేశారు. అనంతరం సామాజిక తనిఖీల్లో భాగంగా ఉదయగిరి ఉపాది హామీ పనులలో జాప్యం మస్టర్ల అవకతవకలు ఇవ్వకపోయినా ఇచ్చినట్లు తదితర అంశాలపై క్షుణ్ణంగా ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు మండల ఎంపీడీఓ, ఏపీవోలు, ఈసీలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు స్వాగతం పలికిన ఎంపీ వేమిరెడ్డి..



**నెల్లూరు రూరల్ మార్చి 18 ప్రభాతవార్త** వివిధ ంకార్యక్రంవయాల నిమిత్తం ఢిల్లీ చేరుకరున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముంఖ్యవయంత్రింవర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేవియరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్వాగతంం పలికారు. మంగళవారం ఢిల్లీలోని ఇందిరాగాంంధీ ఇంటర్నేషనల్ం ఎయిర్ పోర్టులో ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు ఆహ్వానరం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాంబునాయుడు గాంరు.. ఎంపీ వేమిరెండ్డిని ఆప్యాయంగా పలకరించారు.

## వాట్సాఫ్ గవర్నెన్స్ తో పారదర్శక పాలన



**కోవూరు, మార్చి 18 ప్రభాతవార్త :** ప్రస్తుతం ఉన్న 12 అంకెల ఆధార్‌కు 2002లో చంద్రబాబు నాయుడు గారి 16 అంకెల యూనిక్ ఐడి ప్రేరణ. సామాన్యులు సైబర్ నేరగాళ్ళ మోసాలకు గురికాకుండా సచివాలయాల ద్వారా అవగాహన కల్పించండి. మనమిత్ర యాప్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. శాసనసభలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టిని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు కొనియాడారు. మంగళవారం ఆమె శాసనసభలో మాట్లాడుతూ వాట్సాప్ గవర్నెన్స్‌తో ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవలను ప్రశంసించారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పరిపాలనలో పారదర్శకతతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చేస్తున్న కృషిని అభినందించారు. సైబర్ నేరగాళ్ళ చేతుల్లో మోసపోకుండా వాట్సాప్ గవర్నెన్స్ పై గ్రామస్థాయిలో సచివాలయాల్లో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఎమ్మెల్యేకు వాట్సాప్ గవర్నెన్స్ పై అవగాహన కల్పిస్తే క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలియజేసేందుకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. 2002లోనే 16 అంకెల యూనిక్ నెంబర్ తో సీఎం నారా చంద్రబాబు నాయుడు స్మార్ట్ అడ్మినిస్ట్రేషన్ కు శ్రీకారం చుట్టారన్నారు. మనమిత్ర వాట్సాప్ నెంబర్ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కోరారు. మనమిత్ర ప్రారంభించిన జనవరి 30వ తేదీ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగ దరఖాస్తు దగ్గర నుంచి ట్రైన్ టికెట్ వరకు అన్నింటిని వాట్సప్ గవర్నర్స్ ద్వారా పొందే అవకాశమున్న మనమిత్ర ద్వారా రైతులకు అవసరమైన సేవలు పొందు పరచడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. మనమిత్ర ద్వారా జనన మరణ ధ్రువీకరణ పత్రాలు వాట్సాప్ లో అందుబాటులోనికి రావడంతో ప్రజలకు ఆఫీసుల చుట్టూ తిరిగే బాధ తప్పిందన్నారు. మనమిత్ర యాప్ ఉపయోగిస్తే వ్యక్తిగత సమాచారం చోరీకు గురవుతుందన్న ప్రతిపక్షాల ఆరోపణలకు గట్టి సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

## బీదాను సన్మానించిన రైతు నాయకులు



**బుచ్చి మార్చి 18 ప్రభాతవార్త** బీదారవిచంద్ర ఎంఎల్‌సిగా ఎంపిక కావడంతో తెలుగుదేశం జిల్లా రైతు సంఘం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాధకృష్ణయ్యనాయుడు, కేతా వెంకటరమణా రెడ్డి పలువురు రైతులు నాయకులు బీదారవి చంద్రను సన్మానించారు. ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతు బీదరవిచంద్రకి రెండో సారి ఎంఎల్‌సి పదవి రావడం అభినందనీయమని అన్నారు. ఈకార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

## లింగనిర్ధారణ పరీక్షలు అరికట్టేందుకు డేకాయ్ ఆపరేషన్



**నెల్లూరు, మార్చి 18, ప్రభాతవార్త** – వైద్యం జిల్లాలో గర్భస్త లింగ నిర్ధారణ పరీక్షలను అరికట్టేందుకు డెకాయ్ ఆపరేషన్స్ ముమ్మరంగా చేపడుతున్నట్లు జిల్లా వైద్యాధికారి సుజిత తెలిపారు. మంగళవారం ఉదయం డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో గర్భస్త పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం, సహాయక పునరుత్పత్తి సాంకేతికత చట్టం(పీసీపీఎన్‌డీటీ) అమలుపై జిల్లా స్థాయి అడ్వయిజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంఅండ్‌హెచ్‌ఓ సుజాత మాట్లాడుతూ గర్భస్త శిశువులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు అరికట్టేందుకు నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకునేందుకు జిల్లాలో వైద్యశాలలు, స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్స్ నిర్వహించేందుకు 8 మంది అధికారులను నియమించినట్లు చెప్పారు. ఈ అధికారుల బృందం జిల్లాలో 31 డెకాయ్ ఆపరేషన్స్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఆకస్మిక తనిఖీలను మరింత ముమ్మరంగా నిర్వహించనున్నట్లు ఆమె చెప్పారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయడమంటే భ్రూణ హత్యలను ప్రోత్సహించడమేనన్నారు. చట్టాన్ని ఉల్లంఘించి లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే వైద్యులు, స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలను పూర్తిగా అరికట్టడం, భ్రూణ హత్యలను తగ్గించడమే ఈ చట్టం ప్రధాన లక్ష్యంగా పేర్కొన్న ఆమె వైద్యులందరూ ఎట్టి పరిస్థితుల్లో లింగ నిర్ధారణ పరీక్షలు ప్రోత్సహించకుండా గర్భస్థ శిశువులకు ప్రాణం పోయాలని కోరారు. బాల్య వివాహాలు అరికట్టేందుకు కమిటీ సభ్యులందరూ కృషి చేయాలని, ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే తెలియజేయాలని ఆమె సూచించారు. కమిటీ సభ్యులు, ఎన్‌జీవోలు లింగ నిరాధరణ పరీక్షలను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా సమన్వయంతో పని చేయాలని ఆమె సందర్భంగా సూచించారు. ఈ సమావేశంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ఆర్.జగదీష్, కమిటీ సభ్యులు డాక్టర్ పద్మజ, కరిముల్లా, డివిజనల్ ఫ్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పీఎల్ దయాకర్, డెమో కనకరత్నం, ఎన్జీవోలు కవితారెడ్డి, ఐ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనతోనే అక్రమ నిర్మాణాలకు చెక్



**నెల్లూరు కార్పొరేషన్, మార్చి 18 ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో జరిగే నూతన భవన నిర్మాణాలకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే ప్రారంభ దశలోనే భవన యజమానులకు తెలియ జేయాలని, నిర్మాణం పూర్తయిన అనంతరం కూల్చివేతలతో వారికీ తీవ్రమైన ఆస్తి నష్టం చేకూరుతుందని మేయర్ స్రవంతి పట్టణ ప్రణాళిక విభాగం అధికారులకు సూచించారు. నెల్లూరు నగరపాలక సంస్థ పట్టణ ప్రాణాధికా విభాగం అధికారులతో సమీక్ష సమావేశాన్ని మేయర్ చాంబర్లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ డి.టి.సి.పి నిర్దేశించిన నూతన మార్గదర్శకాలపై సచివాలయాల పరిధిలో భవన నిర్మాణ యజమానులకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్పొరేషన్ నుంచి భవన నిర్మాణ అనుమతులు పొందిన భవన యజమానులు నిబంధనలకు లోబడి నిర్మాణాలు చేపట్టేలా అధికారులు, వార్డు ప్లానింగ్ కార్యదర్శులు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. వర్షపు నీరు భూమిలో ఇంకేలా ఇంకుడుగుంట తప్పనిసరిగా ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించి, భవన నిర్మాణానికి సంబంధించి సెట్ బ్యాక్స్ అనుమతుల ప్రకారం వుండేలా పర్యవేక్షించాలని సూచించారు. అక్రమ నిర్మాణాలు జరగకుండా, రోడ్లను అక్రమిస్తూ మెట్లు, ర్యాంపుల నిర్మాణం జరగకుండా, వర్షపు నీరు డ్రైను కాలువల ద్వారా సాఫీగా ప్రవహించుటకుటకు వీలుగా రూపొందించి, నిర్మాణాలను పరిశీలించాలని సూచించారు. రోడ్డు పక్కన నూతనంగా ఏర్పాటు చేసుకునే దుకాణాల మార్జిన్ నిబంధనల ప్రకారం ఉండేలా సరి చూడాలని, అవసరమైన వారికి వేరే ప్రాంతంలో దుకాణం ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని మేయర్ సూచించారు. నూతన భవనాల నిర్మాణాల అనుమతులకు దరఖాస్తు చేసే సమయంలోనే ఏలాంటి ఉల్లంఘనలు లేకుండా సరి చూసుకోవాలని, నిబంధనలు అతిక్రమించకుండా నిర్మాణాలు జరిగేలా టౌన్ ప్లానింగ్ విభాగం అంతా పర్యవేక్షించాలని మేయర్ సూచించారు. ఈ సమావేశంలో డి.సి.పి పద్మజ, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు వేణు, ప్రకాష్, టి.పి.ఓ లు, టి.పి.బి.ఓ లు, నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, మార్చి18, ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి మంగళవారం సాయంత్రానికి 0 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టీఎంసీలు కాగా ప్రస్తుతం జలాశయంలో 55.080టీఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350, ఎన్ఎఫ్‌సికి 400, పెన్నా డెల్టాకు 500, కండలేరు వరద కాలువకు200 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 97.219 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## పి ఓ ఏ చట్టం అమలుపై విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం

**ఎస్సీ, ఎస్‌టి లపై అత్యాచారాల నిరోధక చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి**

**బాధితులకు ఈ ఏడాది 2.97 కోట్లు కంపెన్సేషన్ చెల్లింపు**

**జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్**



**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 18, ప్రభాతవార్త** ఎస్ సి, ఎస్ టి లపై వివక్ష, హింస, అణచివేత వంటి అమానుష చర్యలను నిరోధించేందుకు ఉద్దేశించిన చట్టాన్ని జిల్లాలో కఠినంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఒ ఆనంద్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ఎస్పీ కృష్ణకాంత్ తో కలసి కలెక్టర్ జిల్లా స్థాయి విజిలెన్స్ మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ముందుగా కమిటీ సభ్యులు మురళీ కృష్ణ యాదవ్, ప్రవల్లిక, శ్రీరాములు, ప్రభాకర్, సాయి ప్రసాద్, మాట్లాడుతూ జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలు శిధిలావస్థలో ఉన్నాయని, వాటిని పునర్నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వసతి గృహాల్లోని పిల్లల చేత పనులు చేయిస్తున్నారని, గతంలో బుచ్చి వసతి గృహంలో జరిగిన అవకతవకలపై చర్యలు లేవని, నెల్లూరు నగరంలో అంబేద్కర్ భవన్ నిర్మాణం పురోగతిలో లేదని తెలిపారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. అలాగే ఏదైనా సమస్యపై కమిటీ సభ్యులు పోలీస్ స్టేషన్‌కు వెళితే ఆయా కేసుల వివరాలు అందించడం లేదని, అలాగే కేసులను వాదించటంలో పబ్లిక్ ప్రాసెక్యూటర్ సరిగా స్పందించే విదంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కేసులకు హాజరయ్యే వారికి రవాణా భత్యం చెల్లించాలని, అలాగే పోలీసులు చార్జిషీట్లు వేయకపోవడంతో ఎక్కువకాలం జైలు జీవితం గడపాల్సి వస్తుందన్నారు. అదేవిధంగా ఎస్టీలకు ఆధార్ కార్డులు లేక ఇబ్బందులు పడుతున్నారని సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయి విజిలెన్స్, పర్యవేక్షణ కమిటీ సమావేశంను ప్రతి మూడు నెలలకొకసారి తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. అంతకంటే ముందుగానే డివిజన్ స్థాయిలో కమిటీ సమావేశాలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా వసతి గృహాల్లోని పిల్లలతో వివిధ రకాల పనులు చేయిస్తున్న వార్డెన్లు, ఇతర ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవాలని, క్రిమినల్ కేసులు సైతం నమోదు చేయ వచ్చున్నారు. అలాగే ఎస్ టిలకు ఆధార్ కార్డులు ఇప్పించేందుకు మండలాల వారీగా ప్రత్యేక కార్యచరణ రూపొందించామని, తోట పల్లి గూడూరు మండలంలో ప్రత్యేక డ్రైవ్ ద్వారా 450 కార్డులు ఇవ్వగలిగామని ,ఇతర మండలాలలో కూడా ఇదే తరహాలో డ్రైవ్ చేపట్టి త్వరలో ఆధార్ కార్డు లేని ఎస్సీ ఎస్టీలకు ఆధార్ కార్డులు అందజేస్తామన్నారు. అదేవిధంగా 2024 – 25 లో ఆర్థిక సంవత్సరంలో 146 మంది ఎస్సీ, ఎస్‌టి భాధితులకు 2 కోట్ల 63 లక్షల నష్టపరిహారం అందించామని, మరో 24 మందికి 28 లక్షల ఇరవై ఐదు వేలు చెల్లింపులు చేసేందుకు ప్రక్రియ పూర్తి అయిందని,మరో 8 లక్షలు చెల్లింపు చేయ వలసి ఉందన్నారు. జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యుల వివరాలను అన్ని పోలీసు స్టేషన్ లకు, తహసీల్దార్ కార్యాలయాలకు పంపించాలని సూచించారు. సభ్యులు వసతి గృహాల నిర్వహణపై లేవనెత్తిన సమస్యలపై తగిన చర్యలు తీసుకోవాలని సోషల్ వెల్ఫేర్ డి డి కు సూచించారు. జిల్లాలో నమోదైన కేసులు, తీసుకున్న చర్యలను జిల్లా ఎస్ పీ కృష్ణ కాంత్ సమావేశంలో వివరించారు. కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీ పూజ, డిఆర్ ఒ ఉదయ భాస్కర్ రావు, సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి, ఆర్‌డిఒలు సన్నీ వంశీకృష్ణ, అనుషపోలీసు అధికారులు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేతో మంత్రి నాదెండ్ల భేటీ



**కోవూరు, మార్చి 18 ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లాలో ధాన్యం కొనుగోళ్లపై చర్చించిన ప్రజా ప్రతినిధులు. ఆహారం, పౌర సరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన నెల్లూరు జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో అసెంబ్లీలోని మంత్రి ఛాంబర్‌లో మంగళవారం సమావేశంజరిగింది. ఈ సమావేశంలో నెల్లూరు జిల్లాలో ధాన్యం కొనుగోలు పరిస్థితి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కార మార్గాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో 15 వేల టన్నుల పైగా ధాన్యం కొనుగోలు పూర్తి చేసామని తెలిపారు.

- రైతులు ఆందోళన చెందవద్దని, ప్రతి గింజా కొనుగోలు చేస్తామన్నారు. ధాన్యం కొనుగోలు జరిగిన 24గంటల్లోపే రైతుల ఖాతాల్లో నగదు జమ అవుతుందని తెలిపారు. రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు కొనసాగుతుందని, గన్ని బ్యాగులు ట్రాన్స్పోర్ట్ సౌకర్యాలు అందుబాటులో ఉంచామని తెలిపారు. మిల్లర్స్ తో చర్చించి ధాన్యం కొనుగోలు పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకుంటామనీ చెప్పారు.తేమ శాతం 17 20 ఉన్న ధాన్యాన్ని సైతం రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు చేస్తామని పేర్కొన్నారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ధాన్యం అమ్మకం మరింత సులభతరం చేసేందుకు 7337359375 నెంబర్‌కు "HI" మెసేజ్ పంపితే రైతులు ధాన్యం అమ్మకం వివరాలు తెలుసుకోవచ్చని వెల్లడించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణ, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి మహమ్మద్ ఫరూక్, ఎంఎల్ఏ లు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి , వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కే.రామకృష్ణ, దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, పౌర సరఫరాల సంస్థ ఎండీ మన్సూర్ పాల్గొన్నారు.

## అర్హులందరినీ ఓటర్లుగా నమోదు చేయండి

**-ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ సూర్యతేజ**




**నెల్లూరు కార్పొరేషన్,మార్చి 18 ప్రభాతవార్త:** ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో ఓటు హక్కు లేని అర్హులను ఓటర్లుగా నమోదు చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సూపర్వైజర్ లు, బూత్ లెవెల్ అధికారులను నెల్లూరు సిటీ 117 అసెంబ్లీ నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ సూర్యతేజ ఆదేశించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల అధికారులు, సూపర్ వైజర్లు, బూత్ లెవెల్ అధికారులతో నగరపాలకసంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శిక్షణ తరగతులను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ.ఆర్.ఓ మాట్లాడుతూ ఓటర్ల జాబితా రూపొందించడంలో కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన విధి విధానాలను అనుసరిస్తూ, ప్రణాళికాబద్ధంగా పూర్తి చేసేందుకు, యాక్షన్ ప్లాన్ రూపొందించేలా ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణపై సిబ్బందికి శిక్షణ అందించి, క్షేత్ర స్థాయిలో వారి సేవలను వినియోగించుకోవాలని ఈ.ఆర్.ఓ సూచించారు.నగరపాలక సంస్థ పరిధిలోని ఓటర్ల జనాభా నిష్పత్తి, లింగ నిష్పత్తి, కొత్త ఓటర్ల నమోదు, వివిధ క్లయిముల పరిష్కారం, గత ఓటర్ల జాబితాతో నేటి జాబితా పోలిక, యువ ఓటర్ల తగ్గుదలను భర్తీ చేసేందుకు తీసుకోవలసిన చర్యలపై ఏ.ఈ.ఆర్.ఓ లు దృష్టి సారించాలని ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలో పెండింగులో ఉన్న 6, 7, 8 క్లైయిమ్ ఫారాలను నిర్ణీత గడువులోగా పరిష్కరించి, బూత్ స్థాయి అధికారులను క్షేత్రస్థాయిలో వినియోగించుకోవాలని ఈ.ఆర్.ఓ సూచించారు. సచివాలయాల వారీగా వివరాలను సేకరించి 18 సంవత్సరాల నిండిన యువతీ యువకులందరినీ ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు ముమ్మరంగా చర్యలు చేపట్టాలని సూచించారు. నియోజకవర్గం పరిధిలోని 248 పోలింగ్ కేంద్రాలు కాకుండా అదనంగా పోలింగ్ కేంద్రాలు అవసరమైన ప్రాంతాల గురించి నివేదికలను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు అందజేయాలని, విచారణ జరిపించి నూతన పోలింగ్ కేంద్రాలకు అనుమతులను మంజూరు చేస్తామని ఈ.ఆర్.ఓ తెలిపారు. ఈ సమావేశంలో ఏ.ఈ.ఆర్.ఓ షఫీ మాలిక్, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్, సూపర్ వైజర్లు, బి.ఎల్.ఓ లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## కావలి పట్టణ కూడళ్లలో అల్లరిమూకల స్వైరవిహారం




### మద్యం మత్తులో కొట్లాటకు దిగుతున్న యువకులు



**కావలి, మార్చి18 ప్రభాతవార్త** కావలిపట్టణంలో పోలీసుల భయంలేకనో, పట్టించుకోక పోవడంలేదో తెలియదుకాని అల్లరిమూకల దాడుల స్వైరవిహారానికి కావలి భీతిల్లుతుంది. ప్రజలు భయకంపితులవుతున్నారు. పట్టణంలోని పలు కూడళ్లలో జరిగిన అల్లరిమూకల అలజడి సోషల్ మాధ్యమాల్లో బాగా వైరల్ అయింది. దీంతో కావలిలో ఏ నోటవిన్నా అల్లరిమూకల మాటే వినిపిస్తుంది. కావలి పట్టణ ట్రంకురోడ్డుమీదున్న రౌండ్ ది క్లాక్ జనసంచారం కలిగిన ఆర్‌టిసి బస్టాండ్‌లో కొంతమంది యువకులు సృష్టించిన భయానక వాతావరణం ఒక్కసారిగా బట్టబయలైంది. ఫోన్‌చార్జింగ్ వైరు ఇవ్వమని అడగడం, టీ దుకాణదారుడు లేదని చెప్పడంతో ఆగ్రహం వ్యక్తంచేసిన యువకులు ఆ దుకాణంపై దాడిచేశారు. ఈ దాడిని చూడడంతో మిగిలిన షాపులు ఆఘమేఘాలపై మూసివేశారు. ఈ సన్నివేశం చూసిన ప్రయాణీకులు బెంబేలెత్తిపోయారు. ఎక్కడ మనమీదపడి దాడిచేస్తారా అన్న భయానికి లోనయ్యారు. బస్టాండ్ ఆవరణంలో ఒక షాపు షోకేస్‌ను కిందపడవేసి ధ్వంసం చేశారు. కేకలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. ఈ సంఘటన నుంచి ప్రజలు తేరుకోకముందే ట్రంకురోడ్డులోని పుల్లారెడ్డినగర్ బోర్డువద్ద సోమవారం రాత్రి తాగినమత్తులో ఒకరిపైఒకరు దాడులు చేసుకుంటూ కేకలు వేసుకున్న ఉదంతం బాగా వైరల్ అయింది. మద్యంమత్తులో ఉన్నారా... లేక గంజాయి సేవించి ఈ యువకులు గందరగోళం సృష్టిస్తున్నారా... అన్న ప్రచారం సాగుతుంది. జరిగిన ఈ రెండు సంఘటనల వీడియోలు బాగా వైరల్ కావడంతో కావలిలో ఏమైందంటూ వివిధ ప్రాంతాలనుంచి ఫోన్లు వస్తున్నాయి. ఈ రెండు సంఘటలను ఇలా ఉంటే వైకుంఠపురం బ్రాందీషాపు సమీపంలో దాడులు చేసుకున్నట్లు ప్రచారం సాగుతుంది. ఆ బ్రాందీషాపు సమీపంలోనే రైల్వేబ్రిడ్జి మరుగును తలపిస్తుంది. ఇక మందుబాబుల ఆగడాలు చెప్పనక్కర్లేదని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. పోలీసులు వెంటనే స్పందించి అల్లరిమూకల ఆటకట్టించి దాడులను కట్టడి చేయాలని కావలి ప్రజానీకం కోరుతున్నారు.

- **ఆర్‌టిసి సెంటర్‌లో జరిగిన సంఘటనకు నలుగురిపై కేసు...**

కావలి పట్టణ ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణంలో జరిగిన దాడులు, విధ్వంసంకు సంబంధించి నలుగురిపై కేసులు నమోదుచేశామని కావలి వన్‌టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఫిరోజ్ తెలిపారు. పుల్లారెడ్డినగర్ సెంటర్‌లో జరిగిన సంఘటనకు సంబంధించి ఫిర్యాదులు చోటుచేసుకోలేదని అయినా, వీడియోల ఆధారంగా బాధ్యులైనవారిని మందలిస్తామని, కౌన్సిలింగ్‌కూడా చేస్తామని సిఐ ఫిరోజ్ తెలిపారు.

## ఐఎఫ్ఎఫ్‌సిఓ కిసాన్ సెజ్ అభివృద్ధికి కీలక అడుగులు



- **ఐఎఫ్ఎఫ్‌సిఓ ఛైర్మన్, సీఈవోను కలిసిన ఎంపీ వేమిరెడ్డి**
- **2777 ఎకరాలున్న సెజ్‌లో కంపెనీల ఏర్పాటుపై సుధీర్ఘ చర్చ**
- **సమగ్ర వివరాలు అందించిన ఎంపీ**
- **పరిశ్రమలు ఏర్పడితే వేలాదిమంది యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు సానుకూలంగా స్పందించిన ఐఎఫ్ఎఫ్‌సిఓ ఛైర్మన్, సీఈవో**

**నెల్లూరు రూరల్, మార్చి 18, ప్రభాతవార్త** జిల్లాకు తలమానికమైన ఇఫ్కో కిసాన్ సెజ్ అభివృద్ధిలో కీలక ముందడుగు పడింది. జిల్లా సమగ్రాభివృద్ధే లక్ష్యంగా, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలే ధ్యేయంగా ముందుకు సాగుతున్న నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పరిశ్రమలు తెచ్చేలా ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఈ మేరకు మంగళవారం ఢిల్లీలో ఇఫ్కో కిసాన్ సెజ్ ఛైర్మన్ దిలీప్ సంఘాని, ఇఫ్కో సీఈవో డా. ఉదయ్ శంకర్ అవస్థిని ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా కోవూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని ఐఎఫ్ఎఫ్‌సిఓ కిసాన్ సెజ్ కోసం సేకరించిన 2777 ఎకరాల్లో అభివృద్ధి కార్యకలాపాలను చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. మొత్తం భూమిలో 1900 ఎకరాలు సెజ్ నిమిత్తం, 877 ఎకరాలు డొమెస్టిక్ టారిఫ్ ఏరియా కింద ఉందన్నారు. ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కోఆపరేటివ్ లిమిటెడ్ ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందిన సహకార సంస్థ అని, వ్యవసాయం, ఇతర పారిశ్రామిక యూనిట్లకు ప్రాధాన్యతనిస్తూ పరిశ్రమలను ప్రోత్సహించడానికి ఎంతో ఉపకరిస్తుందని ఎంపీ వేమిరెడ్డి చెప్పారు. పరిశ్రమలను ప్రోత్సహించడానికి మెరుగైన నిర్వహణ దృష్టి కోసం ఐకెఎస్ఈజెడ్‌ను ఐఎఫ్ఎఫ్‌సిఓ ప్రోత్సహిస్తుందన్నారు. స్పెషల్ ఎకనమిక్ జోన్ చట్టం, 2005 ప్రకారం నెల్లూరులో 2009లో బహుళఉత్పత్తి కిసాన్ సెజ్ ఏర్పాటు అయిందన్నారు. ఇఫ్కోలో పరిశ్రమలకు ప్రధాన అవసరాలైన విద్యుత్, నీరు, భద్రత వంటి వసతు లు కల్పించేందుకు రూ. 300 కోట్ల వ్యయంతో మౌలిక సదుపాయాలు కల్పించారన్నారు. ప్రస్తుతం ఇఫ్కో కిసాన్ సెజ్‌లో విద్యుత్ సరఫరా, కాంపౌండ్ వాల్, నీరు, మురుగునీటి శుద్ధి కర్మాగారం, అంతర్గత రోడ్లు, తుఫాను నీటి పారుదల వ్యవస్థ, 24 గంటల భద్రత, ప్లగ్ మరియు ప్లే సౌకర్యాలతో పాటు 34,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉపయోగానికి అనువుగా ఉన్న కార్యాలయ స్థలం వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఇఫ్కో కిసాన్ సెజ్‌లో ప్రపంచ ప్రసిద్ధి చెందిన సిమెన్స్ గమేసా రెన్యూవబుల్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్, 2017లో ఏర్పాటై 150 ఎకరాల్లో కార్యకలాపాలు సాగిస్తోందన్నారు. అదేవిధంగా హిందుస్తాన్ కోకా కోలా బెవరేజెస్ లిమిటెడ్, తమ యూనిట్ల కోసం 150 ఎకరాలను తీసుకుందని, దీంతోపాటు ఇతర పెట్టుబడిదారులు కంపెనీలు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారని వారి దృష్టికి తెచ్చారు. జిల్లాలో నైపుణ్యాలున్న యువతకు కొరత లేదని, ఇఫ్కో సెజ్‌లో పరిశ్రమలు ఏర్పాటయితే.. జిల్లాలో వేలాదిమంది యువతకు ఉద్యోగ అవకాశాలు



ఏర్పడతాయని పేర్కొన్నారు. స్థానికులకు ఉపాధి మెరుగుపడు తుందని వివరించారు. తద్వారా జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెంది ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అందువల్ల ఇఫ్కో సెజ్‌లో తగిన ప్రాజక్టులు ఏర్పాటు అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన అభ్యర్థించారు. ఎంపీ వేమిరెడ్డి విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన వారు ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పరిస్థితిని పరిశీలిస్తామన్నారు. తప్పకుండా సెజ్ భూములను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

## మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ



**సైదాపురం, మార్చి 18, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వివిధ వర్గాలకు చెందిన మహిళలకు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన మహిళలకు, వివిద వర్గాలకు సంబంధించి బీసీలకు 31, కాపు(బలిజ)-6, కమ్మ-17, రెడ్డి-20, ఈబీసీ-15, ఆర్యవైశ్య -6, బ్రాహ్మణ -5, క్షత్రియ- 1 చొప్పున మొత్తం 101 మంది మహిళలకు 90రోజుల పాటు టైలరింగ్‌పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ శిక్షణలో 75శాతం హాజరు ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం కుట్టుమిషన్ ఉచితంగా అందిస్తుందని తెలిపారు. శిక్షణను సైదాపురంలో ఉన్న పాత ప్రభుత్వ ఆసుపత్రి భవనం ఖాళీగా ఉన్నందున సదరు భవానాన్ని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. శిక్షణకు అర్హత కలిగిన వారు వెంటనే డాక్యుమెంట్లతో స్థానిక సచివాయలంలో నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు.

## నోటీసులు ఇవ్వకుండా రీ సర్వే చేపడితే చర్యలు



**మనుబోలు మార్చి 18 ప్రభాతవార్త :** మనుబోలు మండలంలోని పిడూరు గ్రామ సచివాలయాన్ని మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పిడూరు గ్రామంలో రీ సర్వే గ్రౌండ్ గ్రోతింగ్ పూర్తి చేసుకొని రైతు భూమి ఏ ఆకారంలో ఎంత విస్తీర్ణంలో ఉందో అని నమోదు చేసుకొనే కార్యక్రమంలో ఉందని తెలియజేశారు. ప్రతి రైతు లేక పట్టాదారు కి భూమి ఎంత విస్తీర్ణం ఏ ఆకారంలో ఉంది అనేది కన్సరేషన్ చేస్తు నైంటి టూ నోటీసులనేవి జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నోటీసులో భూమి ఎంత విస్తీర్ణం వస్తుంది లేదో అనే క్లీయర్‌గా పొందుపరచడం జరుగుతుందని తెలిపారు. గ్రామ ప్రజలందరు కూడా కచ్చితంగా నోటీసులు తీసుకోవాలని తెలియజేశారు. ఈ నైంటీటూ నోటీసులు తీసుకున్న తరువాత కూడా సమస్యలు ఏమైనా ఉంటే స్థానిక విఆర్ఒ మరియు సర్వేయర్ దృష్టికి తీసుకొని రావచ్చు నని ఈ విధంగా ఈ సర్వే ప్రాసెస్ ఉంటుందని తెలిపారు. గ్రామంలోని రైతులకు నోటీసులు ఇవ్వకుండా భూమి విస్తీర్ణం ఎవ్వరైనా తెలిపితే ఆ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకొని రావాలని అటువంటి వారి మీద చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. జిల్లాలో 35 పైలెట్ విలేజెస్‌లో రీ సర్వే పూర్తి అవుతు ఒదని తెలిపారు. ఈకార్యక్రమంలో డిప్యూటి ఇనస్పెక్టర్ ఆప్ సర్వే రాము డిస్టిక్ సర్వేయర్ రఘురామరాజు, మండల తహసిల్దారు సిహెచ్ సుబ్బయ్య, మండల సర్వేయర్ శ్రీనివాసులు, విలేజ్ సర్వేయర్ సోనియా, రీసర్వే డిటి మంజుల అగ్రికల్చర్ అధికారి జహీర్ మనుబోలు బిట్-2 వీఆర్ఒ శ్రీనివాసులు మరియు పిడూరు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుధ్ద్యంపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



**కలువాయి మార్చి 18 ప్రభాతవార్త :** చెత్తా చెదారాలను వ్యవర్ధ పదార్ధాలను ఇష్టానుసారంగా ఎక్కడ బడితే అక్కడ వీధుల వెంబడ వేసే వారి పట్ల చర్యలు తీసుకోనున్నామని ఎంపిడిఒ భవానీ ,ఇఒ పిఆర్‌డి రమేష్ బాబులు తెలిపారు. పారిశుద్ధ్యం పట్ల నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు ఏవి అనే కథనం మంగళవారం ప్రభాత వార్తలో ప్రచురితం కాగా ఇందుకు స్పందించిన మండలాధి కారులు గ్రామంలో చెత్తా చెదారాలు వేసే ఆయా ప్రాంతాలను ఇఒపిఆర్‌డి రమేష్‌బాబు పరిశీలించారు. ఆయా ప్రాంతాలలో ప్రజలకు అవగాహన కల్పించి అదే విదంగా కొనసాగినట్లు అయితే వారిపై చర్యలు తీసుకోనున్నామని రమేష్‌బాబు తెలిపారు.

## కొండూరు గ్రామస్తులు గిడ్డంగుల సంస్థ వద్ద ధర్నా



**మనుబోలు మార్చి 18 ప్రభాతవార్త :** మండలంలోని జట్ల కొండూరు గ్రామ పంచాయితీ పరిధిలోని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఎదుట మంగళవారం ధర్నా చేపట్టారు. గత 6 సంవత్స రాలుగా దళిత కులానికి చెందిన చెముడు గుంట రాజగోపాల్ అనే వ్యక్తిని విధుల నుండి తొలగి ంచారని ఆరోపిస్తు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తలారి దేవదానం ఆద్వర్యంలో ధర్నా కార్యక్రమం గ్రామస్తులు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అధికార పార్టీ అండదండలతో ఉద్యోగ రిత్యా ఏ తప్పు చేయని వ్యక్తిని అన్యాయంగా ఉద్యోగం నుండి తొలగించడం సబబుకాదని అన్నారు. తక్షణం అతనిని విధులలోకి తీసుకోవాలని లేదంటు ఉద్యమాన్ని తీవ్ర తరం చేస్తామని వారు హెచ్చరించారు. జట్ల కొండూరు రాష్ట్ర గిడ్డంగుల సంస్ద యాజమాన్యం మీద చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. వాచ్‌మెన్ రాజ్‌గోపాల్ మాట్లాడుతు నా విధినిర్వహణలో నేను ఎప్పుడు తప్పు చేయలేదని, తప్పు చేసి వుంటే నన్ను తొలగించినా బాదపడనని గ్రామ అధికార పార్టీనాయకులు మాటలు విని అన్యాయంగా నన్ను తీసేసారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన రాజ్‌కుమార్‌చౌదరి జన్మదిన వేడుకలు



**కావలి, మార్చి18 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ కావలి నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్, ఎమ్మెస్సార్ డిగ్రీకళాశాల కరస్పాండెంట్, టిడిపి సీనియర్‌నేత గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. రాజ్‌కుమార్‌ను పలురంగాల్లోన నేతలు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదినకేక్‌ను కట్‌చేసి అందరికి పంపిణి చేశారు. అన్నా క్యాంటీన్‌లో పేదలకు ఉచితంగా భోజనసౌకర్యాలు కల్పించారు. ఎన్నడూలేని విధంగా రాజ్‌కుమార్‌చౌదరి నివాసం ఆయన అభిమానులు, నాయకులతో, విద్యార్ధులతో కిక్కిరిసిపోయింది. తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో. కావలి తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో రాజ్‌కుమార్‌చౌదరి జన్మదినవేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశంపార్టీ నాయకులు పోటీలుపడుతూ ఆయనను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. దుశ్శాలువాలతో, పూలబొకేలతో ముంచెత్తారు. భారీ కేక్‌ను రాజ్‌కుమార్‌చేత కట్‌చేయించారు. తెలుగుతమ్ముళ్లు ఎన్‌డిఎ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి పాల్గొన్నారు. టిడిపి పట్టణ అద్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధానకార్యదర్శి జ్యోతిబాబురావు, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరక్టర్ తటవర్తి వాసు, పార్లమెంట్ ఎస్‌సి సెల్ అద్యక్షుడు కాకి ప్రసాద్, టిడిపి మహిళా పట్టణ అద్యక్షురాలు అర్షియాబేగం, ఏరియా వైద్యశాల అడ్వైజరి కమిటి సభ్యులు ఆత్మకూరి నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరక్టర్ ఆధ్వర్యంలో. తెలుగుదేశంపార్టీ రాష్ట్ర వాణిజ్యవిభాగం అధికార ప్రతినిధి, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరక్టర్ తటవర్తి వాసు ఆధ్వర్యంలో రాజ్‌కుమార్‌చౌదరి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముసునూరులోని రాజ్‌కుమార్ నివాసానికి ఆర్యవైశ్యులు క్యూకట్టారు. దుశ్శాలువాలతో ఆయనను ముంచెత్తి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బొకేలు అందచేశారు. భారీకేక్‌ను ఆయనచేత కట్‌చేయించి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్యవైశ్యసంఘం కార్యదర్శి ఓరుగంటి రామకృష్ణ, ఉపాధ్యక్షులు గాదంశెట్టి మధుసూధన్‌రావు, గంగిశెట్టి నందకిషోర్, బులియన్ మర్చెంట్స్ అద్యక్షులు మొగళ్లపల్లి రాజ, ఆర్యవైశ్య మహాసభ యువజనసంఘం కార్యదర్శి మిద్దె ప్రతాప్, ఆర్యవైశ్యులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.
ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాలలో, ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాలలో తెలుగుదేశంపార్టీ కావలి నియోజకవర్గ లీగల్‌సెల్ కన్వీనర్ ఎమ్మెస్సార్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్ధులు భారీగా పాల్గొని ఆయనను దుశ్శాలువాలతో ముంచెత్తారు. భారీకేక్‌ను ఆయనచేత కట్‌చేయించారు. పూలబొకేలు అందచేశారు. మంచి ఉన్నతపదవులు చేపట్టాలని కోరారు. విద్యార్ధులు ఆయనను చుట్టుముట్టి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని పలురంగాల్లోని ప్రముఖులు, వ్యాపారస్తులు రాజ్‌కుమార్‌చౌదరికి ఫోన్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## వైవి సుబ్బారెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మకు నివాళులర్పించిన ప్రతాప్‌రెడ్డి



**కావలి, మార్చి18 ప్రభాతవార్త :** వైసిపి పార్టీ పార్లమెంట్‌నేత వైవి సుబ్బారెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మ పార్థివదేహాన్ని వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మంగళవారం సందర్శించారు. బాపట్లజిల్లా మేదరమెట్లలోని సుబ్బారెడ్డి నివాసానికి వెళ్లారు. ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాల ఉంచి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతిని తెలిపారు. ఆయన వెంట వైసిపి నేతలు పాల్గొన్నారు.

## కర్తం కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి



**బిట్రగుంట మార్చి 18(ప్రభాతవార్త) :** బోగోలు మండలం వైఎస్ఆర్సిపి నాయకులు కర్తం సురేంద్ర రెడ్డి తల్లి మరణించి నందున మంగళవారం పాత బిట్రగుంట లోని వారి నివాసమునకు మాజీ ఎమ్మెల్యే కావలి నియోజకవర్గం వైసిపి ఇంచార్జి రామిరెడ్డి ప్రతాప్ కుమారరెడ్డి వెళ్లి పార్దివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు ఆయన వెంట నియో జకవర్గం నేతలు పాల్గొన్నారు.

## విద్యార్ధులకు బహుమతులు పంపిణీ



**మర్రిపాడు, మార్చి18, ప్రభాతవార్త:** మర్రిపాడు మండలంలోని నందవరం మోడ్‌స్కూల్లో విద్యార్థులకు మంగళవారం స్థానిక ఎస్ఐ శ్రీనివాసరావ్ బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించామని అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి మోడల్ స్కూల్ ప్రిన్స్‌పాల్ లక్ష్మీనారాయణ, సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

## పికెపాడులో చెత్తసేకరణకు వినూత్న ప్రయత్నం



**అనంతసాగరం, మార్చి18, ప్రభాతవార్త:** మండలంలోని కంభంపాడు గ్రామంలో చెత్తసేకరణకు గ్రామ సర్పంచ్ కత్తి లావణ్య నూతన ఆలోచనతో ప్రతి ఇంటి దగ్గర నుండి చెత్త సేకరణకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన ట్రై సైకిల్ కొనుగోలు చేసి గ్రామంలో చెత్తను సేకరించి ఊరిబయట ఎస్‌డబ్ల్యుపిసి ప్రదేశాలకు తరలిస్తున్నారు. తద్వారా ఎక్కడపడితే అక్కడ చెత్తలేకుండా గ్రామంలో చుట్టుప్రక్కల ప్రదేశాలు పరిశుభ్రంగా ఉండేఆల చర్యలు చేపడుతూ పంచాయతీలో పనిచేసే గ్రీన్ అంబాసిడర్లతో క్లీన్‌గా ఉండేలా చర్యలు చేపడుతున్నారన్నారు. ఈ సైకిల్ ఒక్కసారి చార్జ్ చేసుకుంటే 25నుంచి50 కిలోమీటర్ల వరకు ట్రావెల్ చేయవచ్చన్నారు. గతంలో సైకిల్ తొక్కి తొక్కి ఇబ్బందులు పడే వర్కర్లకు ఇప్పుడు చాలా తేలికగా ఎంత దూరమైనా చెత్తను తరలించడానికి అనుకూలం కావడంతో వర్కర్లు, గ్రామ పంచాయతీ అధికారులు , మండల అధికారులు గ్రామ సర్పంచ్‌ను అభినందించారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనచోదకులు



**వలేటివారిపాలెంమార్చి 18, ప్రభాతవార్త :** శింగరాయకొండ నుంచి కందుకూరు, వలేటివారిపాలెం, మాలకొండ మీదుగా పామూరు వరకు నూతన జాతీయ రహదారి ఏర్పాటు ఏడాది క్రిందట ప్రారంభించారు. సుమారు 65కి.మీ దూరంలో 167బి జాతీయం హదారి విస్తరణ పనులు దాదాపు పూర్తయ్యాయి. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డుపై నిత్యం వందలాది వాహనాలు ట్రాఫిక్ నిబంధనలకు విరుద్దంగా ప్రయాణిస్తున్నాయి. దీంతో తరచూ రోడ్డుప్రమాదాలు జరుగుతున్నాయి. అనేక మంది క్షతగాత్రులవడం, మరి కొందరు మృత్యువా తపడడం, ఇంకొందరు అంగవికలురు కావడం జరుగుతుంది. రోడ్డు బాగా ఉండడంతో రకరకాల వాహనాలు అతివేగంగా ప్రయాణిస్తున్నాయి. వాహనచోదకుల అవగాహనలోపం, ట్రాఫిక్ రూల్స్‌పా టించక పోవడం, రకరకాల వాహనాల రద్దీ తదతర కారణాల వలన నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగు తున్నాయి. దీంతో ప్రజలు, ప్రయాణికులు భయాందోళనలకు గురవుతున్నారు. రోడ్డు బాగయిందన్న సంతోషం కంటే. ప్రాణాలు పోతున్న భాద అధికమవుతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారువాహనాల రద్దీ ఎక్కువ:ఈ రోడ్డుపై కందుకూరు నుంచి వలేటివారిపాలెం, మాలకొండ, పామూరు, కొండాపురం, ఇసుకపాలెం ,ప్రొద్దుటూరు, పులివెందుల, బెంగుళూరు, బద్వేలు తదితర ప్రాంతాలకు బస్సులు రాకపోకలు చేస్తుం టాయి. దీనికి తోడు ఆటోలు, మోటార్‌బైక్‌లు, లారీలు, టాటామాజిక్ ఇలా రకరకాల వాహనాలు వేగంగా నడుస్తునా న్నయి. ఈ రహదారిని ప్రస్తుతం 4వరుసల రహదారిగా విస్తరించారు. దీంతో రోడ్డు బాగా ఉండడంతో వాహనచోదకులు వేగం పెంచారు. సుమారు 20కి.మీ దూరంలోని వలేటివారిపాలెంను కేవలం 15, 20నిమిషాల్లోనే చేరుతున్నారు. సుప్రసిద్ద శ్రీలక్ష్మీనరసింహా స్వామి దర్శనభక్తులు సైతం ఈ రోడ్డునే ప్రయాణిస్తుంటారు . అనుభవం, అవగాహనలేని వారు, డ్రైవింగు లైసెన్స్ లేనివారు, మైనర్లు, మందుబాబులు వాహనాలు అతివేగంగా వాహనాలు నడుపుతారు. దీంతో మందు వెళ్తున్న వాహనాన్ని అదిగమించడంలోనూ ఎదురైన వాహనాలును తప్పించడంలోనూ ప్రమాదాలు జరుగుతున్నాయి. యువకులు, మైనర్లు, ట్రాక్టర్లుతోపాటు రకరకాల వాహనాలను నడుపుతుంటారు. మ్యదంలోనూ, సెల్‌పోన్‌లోనూ ఉంటారు. ట్రాక్టర్ డ్రైవర్లు పక్కనే మహిళాలకూలీలను ఎక్కించుకొని టేప్‌రికార్డు పాటలువింటూ వెనకా ముందు వచ్చే వాహనాలను గమనించని రీతిలో ఉంటారు. దీంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాలు:మంగళవారం పోకూరు సమీపంలో దినేష్ అనే యువకుడు ముందుగ వెళ్తున్న కారును ఓవర్‌టేక్‌చేయబోతూ ఎదురుగా వస్తున్న ఆటోతో జరిగిన ప్రమాదంలో అక్కడికక్కడే మృతిచెందారు. ఇటీవల బొంతవారిపాలెం వద్ద జరిగిన ప్రమాదంలో ఓ యువ సాఫ్ట్‌వేర్ మృతి చెందాడు. అయ్యవారిపల్లెలో మూడు ప్రమాదాలు జరిగాయి. 3గురు మృతిచెందారు. వలేటివారిపాలెం ఆంజనేయులు స్వామిదేవాలయం వద్ద జరిగిన ప్రమాదంలో అయ్యవారిపల్లెకి చెందిన వ్యక్తి దుర్మరణం చెందారు. పోకూరు స్కూలు వద్ద వేగంగా వెళ్లున్న బైక్ నుంచి ఓ మహిళ జారిపడి ప్రమాదానికి గురైంది. కందుకూరు - శింగ రాయకొండ మద్య పలు ప్రమాదాలు జరిగాయి. కొందరు మృత్యువాత పడ్డారు. మరికొందరు క్షతగా త్రుల య్యారు. పట్టించుకోని రవాణాశాఖా ధికారులు:వాహనాల రాకపోకలు నిబందనలకు విరుద్దంగా జరుగు తున్న, అనేక మంది క్షతగాత్రలవుతున్న, ప్రాణాలు పోతున్నప్పటికిని రవాణాశాఖాధికారులుకు చీమ కుట్టినట్లు కూడాలేదు. అసలు వారు అడ్రసులేరు. కనీసం కౌన్సిలింగు ఇచ్చిన దాఖలాలు లేవు. వాహనాల ,వాహ నచోదకులుకు లైసెన్సు ఉందా లేదా అని కూడా విచారించే నాధుడే లేరు. అడిగేనాధుడే లేరన్న ధీమాతో ఉంటారు. ప్రమాదాల అనంతరం బాధపడుతుంటారు. ఈ విషయాన్ని అధికారులు గమనించి వాహన చోదకులుకు కౌన్సిలింగు ఇవ్వాలి. లేదా చట్టపరమైన చర్యలు అమలుచేస్తే కొంత మేర ప్రమాదాలు నివారించొచ్చునని పలువురు చెప్తున్నారు.

## మోడల్‌స్కూలులో ఇంటర్‌లో ప్రవేశానికి ఆహ్వానం



**వలేటివారిపాలెం మార్చి 18, ప్రభాతవార్త :** చుండి మోడల్‌స్కూలులో 2025-26 ఏడాదికి గానూ ఇంటర్‌లో ఎంపీసీ, హెచ్ఈసీ, సీఈసీ కోర్సుల్లో ప్రవేశం నిమిత్తం అర్హులైన విద్యార్దులనుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు .ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో ప్రస్తుతం 10వ తరగతి చదివే విద్యార్దులు ఈ నెల 17 నుంచి మే 22లోపు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవచ్చని ప్రిన్సిపల్ వెంకటేశ్వరన్ తెలి పారు. ఇందుకోసం ఓసీ అభ ్యర్దులు రూ.200లు బీసీ విద్యార్దులు 150లను ఫీజు చెల్లిం చాల్సి ఉంది. అర్హత ఆసక్తిగల అభ్యర్దులు ఈ మేరకు ఏపీఎంఎస్.ఏపీసిఎఫ్ఎస్ఎస్.ఇన్ అనే వెబసైట్ నందు దరఖాస్తు చేయాల్సి ఉందన్నారు. ధరఖాసుతోపాటు ఆధార్ కార్డు, రేషన్‌కార్డు, స్టడీసర్టిపికెట్ నకళ్లను పాస్‌పోర్టు పోటోలతో కలిపి చుండి మోడల్‌స్కూలులో అందచేయాలని ఆయన సూచించారు. మెరిట్ ప్రాతిపదికన అర్హులను ఎంపికచేయనున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. పూర్తి వివరాలకు 8184854200 లేదా 8074551521 అను పోన్ నంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు.

## అలా వచ్చారు.. ఇలా వెళ్లారు

**- మొక్కుబడిగా అట్రాసిటీ కమిటీ సమావేశం**

**- మీడియాకు నో ఎంట్రీ**



**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 18, ప్రభాతవార్త :** జిల్లాలో దళితులకు సంబంధించిన సమస్యలపై సుదీర్ఘంగా చర్చించాల్సిన జిల్లాస్థాయి విజిలెన్స్, పర్యవేక్షణ కమిటీ సమావేశం మంగళవారం మొక్కుబడిగా జరిగింది. జిల్లాస్థాయి విజిలెన్స్ ,పర్యవేక్షణ కమిటీ చైర్మన్ అయిన కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశం కేవలం అరగంటలోపే ముగియడం విమర్శలకు తావిచ్చింది. ఎస్సీ ఎస్టీలపై వివక్ష... హింస.. అణచివేత వంటి అమానుష చర్యలను నిరోధించేందుకు... ఆయా బాధితులను ఆదుకునేందుకు ప్రతి మూడు నెలలకు ఒకసారి జరగాల్సిన ఈ సమావేశం జిల్లాలో దాదాపుగా రెండేళ్ల తర్వాత జరగడం.. అది కూడా మొక్కుబడిగా జరగడం గమనార్హం. జిల్లాస్థాయి విజిలెన్స్ ,పర్యవేక్షణ ప్రస్తుత కమిటీ గత ఏడాది ఫిబ్రవరిలో ఏర్పాటు అయింది. ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశం కావాల్సిన ఈ కమిటీ ఏర్పాటైన ఏడాది తర్వాత మంగళవారం జరిగింది. నూతన కమిటీలో సభ్యులుగా ఎంపికైన మురళీ కృష్ణ యాదవ్ తదితరులు కమిటీ సమావేశం నిర్వహించాలని పలుమార్లు ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వినతి పత్రాలు కూడా అందజేశారు. నూతన కమిటీ ఏర్పాటు అయిన ఏడాది తర్వాత జిల్లాస్థాయి విజిలెన్స్, పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించిన జిల్లా యంత్రాంగం మొక్కుబడిగా ఈ సమావేశం నిర్వహిం చడం. అరగంటలోపే పూర్తి చేయడం ఆరోపణలకు తావిచ్చింది. జిల్లా వ్యాప్తంగా ఎస్సీలు.. ఎస్టీలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా భూ సమస్యలు వీరిని వెంటాడుతున్నాయి. గతంలో దళితులకు ఇచ్చిన భూములు ఆక్రమణలకు గురికావడము. దళితులకు ఇచ్చిన భూములు ఎక్కడున్నాయో వారికే తెలియ కపోవడం తదితర సమస్యలు ఉన్నాయి. దీనితోపాటు జిల్లా వ్యాప్తంగా మెజారిటీ దళిత వాడలు సమస్య లతో కునారి ల్లుతున్నాయి. ఇక జిల్లాలో సాంఘిక సంక్షేమ. గిరిజన సంక్షేమ. వెనుకబడిన తరగ తుల వసతి గృహాల పనితీరు దారుణంగా ఉంది. ప్రభుత్వం విడుదల చేయాల్సిన నిధులు విడుదల కాకపో వడం. అధికారుల పర్యవేక్షణ అంతంత మాత్రమే ఉండడంతో ఆయా వసతిగృహాలలో ఉంటున్న విద్యార్థులు సమస్యలతో సతమతమవుతున్నారు. ఆయా సమస్యలపై సుదీర్ఘంగా చర్చించాల్సిన జిల్లా స్థాయి బిజినెస్ మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశం నామమాత్రంగా జరగడం జిల్లావ్యాప్తంగా అసంతృప్తి వ్యక్తం అవుతోంది.

## నేటి నుండి పొగాకు కొనుగోలు ప్రారంభం





**మర్రిపాడు, మార్చి18, ప్రభాతవార్త:** జిల్లాలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రంలో పొగాకు కొనుగోళ్ళ ప్రక్రియ బుధవారం నుండి ప్రారం ్భభమవుతుందని వేలం కేంద్ర నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. ఇందుకు సంబంధించి ఆయన వివరాలను స్థానిక విలేకర్లకు తెలిపారు. డిసిపల్లి వేలం కేంద్ర పరిధిలో 2025-26 పంట కాలానికి 2069మంది రైతులు 1738పొగాకు బ్యారన్లను రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. దానికి పొగాకు బోర్డు 7.43మిలియన్‌కిలోల ఉత్పత్తి లక్ష్యంగా నిర్ణయించిందన్నారు. రైతులు 5861 హెక్టార్లలో పంట సాగుచేయాల్సి ఉండగా 5890హెక్టార్లలో పొగాకు సాగుచేసి ఉన్నారన్నారు. మొత్తంగా పొగాకు బోర్డు అంచనాకంటే భిన్నంగా 11మిలియన్ కిలోల పొగాకు ఉత్పత్తి అధికంగా ఉండే అవకాశం ఉందన్నారు. బుధవారం జరిగే వేలం ప్రక్రియలో రైతులు మంచి కండిషన్ లో ఉండే బేళ్ళను తీసుకురావాలన్నారు. డిసిపల్లి వేలం కేంద్రం పరిధిలో జరిగే కొనుగోళ్ళలో ధరలు ఏవిధంగా ఉంటాయోనని రైతులు ఉత్కంఠతతో ఎదురుచూస్తున్నారు.

## కండలేరులో 50.108 టీయంసీల నిటిమట్టం



**కండలేరుడ్యాం(రాపూరు), మార్చి18ప్రభాతవార్త :** మండలంలోని కండలేరు జళాశయంలో మంగళవారం ఉదయానికి 50.108 టీయంసీల నిటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. జళశయంనుండి అవుట్‌ఫ్లోగా హెడ్ రెగ్యులేటర్ నుండి 605 క్యూసెక్కులు, లో లెవల్ స్లూయిస్ ద్వారా 110 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 80 క్యూసెక్కుల చోప్పున మొత్తం 795 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఎఇ తిరుమలయ్య తెలిపారు.

## కోడిపందేల స్ధావరాలపై దాడులు



**రాపూరు, మార్చి18ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరు పంచాయితీ పరిధిలోని సైదాదుపల్లి అటవీ ప్రాంతంలో నిర్వహిస్తున్న కోడిపందేల స్థావరాలపై మంగళవారం రాపూరు ఎస్ఐ వెంకట రాజేష్ తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. పోలీసుల దాడులు గుర్తించిన పలువురు పారిపోగా 11 మంది నిందితులను, 13 ద్విచక్ర వాహనాలను, 11 మొబైల్ పోన్‌లు ,రూ .6800 నగదు స్వాధీనపరుచుకోని స్టేషన్‌కు తరలించారు. మండలంలో ఎవరైనా చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడినా దాడులు నిర్వహించి కేసులు నమొదు చేస్తామని ఎస్ఐ వెంకట రాజేష్ హెచ్చరించారు. ఈ దాడులలో ఎస్ఐతో పాటు స్టేషన్ సిబ్బంది తదితరులున్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, మార్చి 18 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో మంగళవారం అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకిషోర్ స్వామి, ఫణీంధ్ర స్వామి, భక్తులు ఉన్నారు.

## పిఎం శ్రీ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం



**బుచ్చి మార్చి 18 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేబాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కోవూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సమగ్ర శిక్ష రాష్ట్ర అడిషనల్ స్టేట్ ప్రాజక్టు డైరక్టర్ అమరావతి నుండి వచ్చిన రవీంద్రనారెడ్డి పరిశీలించారు. పిఎల్ ఎల్ఎబి నిర్వహణ పనీతరు పిఎం శ్రీ పాఠశాలలో మౌలిక వసతులు కెమిస్ట్రీ ల్యాబ్ నిర్మాణం, క్రీడా సముదాయం కోర్టులకు ఏర్పాటు, అటల్ టింకరింగ్ ల్యాబ్ వినియోగం, విద్యార్ధి అభ్యసన సామర్ధ్యాలు మరియు ప్రభుత్వం నిర్వహిస్తున్న వివిధ రకాల కార్యక్రమాలు, స్వర్ణాంధ్ర-స్వచ్చంధ్ర అమలు తీరు, తదితర విషయాలపై పరిశీలన చేశారు. ఆయన వెంట నెల్లూరు జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజక్టు కో ఆర్డినేటర్ డి వెంకటసుబ్బయ్య, మరియు సమగ్ర శిక్ష జిల్లా విద్యా విషయక పర్యవేక్షణ అధికారి జి. సుధీర్‌బాబు, పిఎల్ నోడల్ ఆఫీసర్ అద్దంకి ప్రసాద్, మండల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాయితో మాట్లాడదామని పిలిపించిహత్య

**- నిందితుల్ని అరెస్టు చేసిన పోలీసులు**



**నెల్లూరు క్రైమ్, మార్చి 18, ప్రభాతవార్త :** నగరంలోని పొదలకూరు రోడ్డు ప్రాంతంలో ఈనెల 14వ తేదీ రాత్రి జరిగిన అరవ భూమి సుజన్ కృష్ణ అలియాస్ చింటూ హత్య కేసులో నిందితుల్ని వేదయపాలెం పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను నగర డిఎస్పి సింధు ప్రియ మంగళవారం వేదయపాలెం స్టేషన్లో జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆమె తెలిపిన సమాచారం మేరకు.. మృతుడు సుజన్ కృష్ణ (28) పై వివిధ పోలీస్ స్టేషన్లలో పలు కేసులు ఉన్నాయి. మృతునికి అతను స్నేహితులైన ఇరా నగర్‌కు చెందిన శివకృష్ణ సాయి, షేక్ మహబూబ్ బాషా, రామకోటయ్య నగర్ కు చెందిన సయ్యద్ కరీముల్లా, రావు నగర్‌కు చెందిన గొలగమూడి పవన్, మనుబోలుకు చెందిన కోసూరు సాయి తేజ, వెంగళరావు నగర్ కు చెందిన అనిక్ రాజులతో ఇటీవల కాలంలో స్వల్ప వివాదం ఏర్పడింది. ఈ క్రమంలో ఒకరోజు శివకృష్ణ సాయి ఇంటికి వెళ్లిన మృతుడు సృజన కృష్ణ అతనితోపాటు ఇతర స్నేహితులతో ఘర్షణ పడి వారి అంతు చూస్తానని బెదిరించి వచ్చాడు. తన ఇంటికి వచ్చి తన అంత చూస్తానని చెప్పడంతో సుజన కృష్ణని ఎలాగైనా అంతం అందించాలని నిందితులు నిర్ణయించుకుని ప్లాన్ ప్రకారం సుజన్ కృష్ణతో ఒక అమ్మాయి విషయం మాట్లాడాలని పొదలకూరు రోడ్డు వద్దకు పిలిపించారు. అక్కడికి ఒంటరిగా వచ్చిన సృజన్ కృష్ణ పై నిందితుల ఆరుగురు కత్తులతో రాడ్డులతో విచక్షణారహితంగా దాడి చేయడంతో తీవ్ర గాయాలు పాలైన సుజన్ కృష్ణ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తల్లి ఫిర్యాదు పై కేసు నమోదు చేసుకున్న వేదయపాలెం సిఐ శ్రీనివాసరెడ్డి ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో వెంగళరావునగర్ సమీపంలో తచ్చాడుతున్న ఆరుగురు నిందితులను మంగళవారం ఉదయం అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి ఉపయోగించిన కత్తులను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు డీఎస్పీ తెలిపారు.

## కోనలో స్వర్ణ గరుడవాహనంపై నృసింహ స్వామి



**పెంచలకోన(రావూరు), మార్చి18ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో బుదవారం శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారికి స్వర్ణ గరుడవాహన సేవ నిర్వహించారు. స్వామి వారి జన్మనక్షత్రమైన స్వాతీ నక్షత్రం సందర్భంగా మంగళవారం ఉదయం స్వామి వారి మూల మూర్తికి అభిషేకం, చందనాలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక హోమాలు నిర్వహించారు. ఉదయం 9,30కి స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారిని స్వర్ణ గరుడవాహనంపై స్వర్ణ గరుడవాహనంపై క్షేత్రోత్సవం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిచందనాలంకారం దర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన బోజన ,వసతి, దర్శనం ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, పులగల నరసింహ, వెంకటసుబ్బయ్య, తదితరులు పర్యవేక్షించారు. స్వామి వారి పూజా, ఆలంకరణ కార్యక్రమాలను ఆలయ ప్రధానర్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వినోద్ స్వామి, సాయి స్వామి, నాగరాజు స్వామి తదితరులు వేదమంత్రాలతో, శాస్త్రోక్తంగా నిర్వహించారు.

## జనసేన జయకేతన సభ సూపర్‌సక్సెస్



**వింజమూరు, మార్చి 18, ప్రభాతవార్త :** పిఠాపురంలో ఈనెల 14న జరిగిన జనసేన పార్టీ ఆవిర్భావ సభకు ఉదయగిరి నియోజకవర్గం నుండి దాదాపుగా 2000 మంది ప్లీనరీ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేసిన జనసైనికులకు వీర మహిళలకు జనసేన మండల అధ్యక్షులు బండారు సత్యనారాయణ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో బండారు సత్య నారాయణమూర్తి మాట్లాడుతూ జయకేతన సభకు ఉదయగిరి నియోజకవర్గం నుండి జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం సంతోషకరమని అన్నారు. టిట్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ ఆదేశాలు మేరకు జనసేన సీనియర్ నాయకులు కాశీరావు సహకారంతో విశేష స్పందన లభించిందని అన్నారు. రాష్ట్రంలో జనసేన పార్టీ అత్యంత శక్తివంతంగా ఎదుగుతుందని, అందరి తోడ్పాటుతో ముందుకు వెళ్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వెంకీ గవ్వల రమేష్, రాఘవేంద్ర, సురేష్, శ్రీను, మధు, అన్వేష్, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## బోగోలు ఇబ్రహీంపేట మధ్య రోడ్డును ఏర్పాటు చేయండి



**బిట్రగుంట మార్చి 18 ( ప్రభాతవార్త):** బోగోలు మండలం ఇబ్రహీంపేట నుండి బోగోలు ఆర్సీయం చర్చి వరకు ఆర్ అండ్ బి రోడ్డు అద్వానంగా తయారైందని వెంటనే ఈ రోడ్డుకు మరమ్మత్తులు చేసి రోడ్డును డబల్ లైన్ గా విస్తరించాలని బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షులు షేక్ నూరుద్దీన్ కోరారు. విశ్వనాథరావుపేట పంచాయతీ లోని ఇబ్రహీంపేట సెంటర్ నందు మంగళవారం విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో తిప్పనుండి సుందరగిరి వారి కండ్రిక వరకు 13 కిలోమీటర్ల వరకు సింగల్ రోడ్డును డబల్ రోడ్డుగా ఏర్పాటు చేయడం జరిగింది. అయితే బోగోలులో రైల్వే ఆర్ఓ బి వంతెన నిర్మించే ఉద్దేశంతో ఇబ్రహీంపేట నుండి బోగోలు ఆర్సీఎం చర్చి వరకు రోడ్డు నిర్మాణం చేపట్టలేదు. ఆర్ఓబి నిర్మాణం జరిగేందుకు కాలయాపన జరుగుతున్న నేపథ్యంలో ఇబ్రహీంపేట మరియు బోగోలు రోడ్డు అద్వానంగా తయారైందని దీనిపై కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి దృష్టి పెట్టి ఈ రోడ్డును రెండు లైన్ల రోడ్డుగా నిర్మించేందుకు కృషి చేయాలని షేక్ నూరుద్దీన్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ సభ్యులు బత్తల రవిచంద్ర, ఆరోగ్యరాజ్, షేక్ అహ్మద్ భాషా, శివ, డబ్బీరు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తి భవనాలను పూర్తి చేయాలి



**వింజమూరు, మార్చి 18, ప్రభాతవార్త :** వింజమూరు- కావలి ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న జగనన్న కాలనీలను సీపీఎం(ఐ) నాయకులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ప్రాంతీయ కార్యదర్శి మల్లిఖార్జున మాట్లాడుతూ విజయ చైతన్య యాత్రలో భాగంగా గత ప్రభుత్వంలో పేదలకు ఇచ్చిన జగనన్న కాలనీలను పరిశీలించామని, చాలా వరకు అసంపూర్తిగా భవనాలు ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేసి లబ్దిదారులకు అందజేయాలని వారు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన పది నెలలు అయినప్పటికీ ఈ కాలనీలను గాలికి వదిలేయడం దారుణమన్నారు. ఈ భవన నిర్మాణాలకు ఎన్ఆర్ఈజీఎస్ కూలీల నిధులను వెంటనే విడుదల చేయాలని, అసంపూర్తి భవనాలు బీటలు పడి, అధ్వాన్నంగా తయారయ్యాయని వారు వాపోయారు. కూటమి ప్రభుత్వ ం ప్రజా సమస్యలను పరిష్కరించకపోతే వామపక్ష నేతలు పోరాటానికి పిలుపునిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బయన్న, రమణారెడ్డి, మాల్యాద్రి, స్వాములు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పైన ప్రజా చైతన్యయాత్రలు



**బిట్రగుంట మార్చి 18(ప్రభాతవార్త ):** రాష్ట్రంలో, కేంద్రంలో డబల్ ఇంజిన్ సర్కారు వచ్చి 10 నెలలు అయినప్పటికీ ప్రజాసమస్యలు పరిష్కారంకు నోచుకోలేదనివ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరి మాల్యాద్రి విమర్శించారు. విశ్వనాధరావుపేట పంచాయతీ లోని ఇబ్రహీంపేట లో మంగళవారం ప్రజాసమస్యలపైన చైతన్యపరుస్తూ కరపత్రాలు పంపిణి చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కావలి, బోగోలు, జలదంకి మండలాలలోని సమస్యలుపైన వారు ప్రస్థావించారు. ఈ కార్యక్రమం లో మండల సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య, సిఐటియు మండల కార్యదర్శి చల్లా. నరహరి తదితరులు పాల్గొన్నారు.

## చినక్రాకలో 15ఎకరాల వరిగడ్డివామి దగ్గం



**జలదంకి,మార్చి18,ప్రభాతవార్త:** జలదంకి మండలం చినక్రాకలో మంగళవారం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈసంఘటనలో 15ఎకరాల వరిగడ్డివామి కాలి బూడిదయింది.స్థానికుల కదనం మేరకు గ్రామానికి చెందిన కె మల్లికార్జున అనేరైతు మూగజీవుల మేతను వామివేశాడు.అయితే సాయంత్ర ంవేళ ఉన్నపళంగ వామినుంచి ఒక్కసారిగ మంటలు రేగా యి.గమనించిన స్థానికులు పరుగులుతీసి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు.అయినప్పటికి మంటలు అదుపులోకి రాలేదు.కావలి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు.ఫైరింజన్ గ్రామానికి చేరుకొని అదుపుచేశాయి.అప్పటికేగ్రాసం పూర్తిగ కాలిపోయింది.దీంతో రైతు మల్లికార్జున లబోదిబో మన్నారు.దాదాపు 4లక్షల పైచిలుకు నష్టంవాటిల్లి వుంటుందని కర్షకులు అంచనావేశారు.ప్రమాదం ఎలాజరిగిందో ఎవరికి అంతుపట్టలేదు.బాదితుడ్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మీటర్ రీడింగ్ ఉద్యోగులకు ఉద్యోగభద్రత కలిగించాలి



**కావలిరూరల్, మార్చి18 ప్రభాతవార్త :** విద్యుత్‌శాఖలో మీటర్ రీడింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్న మీటర్‌రీడింగ్ ఉద్యోగులు తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్ర అసోసియేషన్ పిలుపుమేరకు మంగళవారం విద్యుత్ డివిజనల్ కార్యాల యం వద్ద మీటర్‌రీడింగ్ ఉద్యోగులు నిరసన తెలియచేసి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎలక్ట్రికల్ డివిజనల్ అధికారి బెనర్జీకి వినతిపత్రాన్ని అందచేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా మీటర్ రీడింగ్ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బత్తల రవిచంద్ర మాట్లాడారు. గత 25 సంవత్సరాలుగా విద్యుత్‌శాఖలో మీటర్‌రీడింగ్ ఉద్యోగులుగా విశిష్టసేవలు అందిస్తున్నామని తెలియచేశారు. గత ప్రభుత్వం మీటర్‌రీడింగ్ ఉద్యోగులకు ఉద్యోగభద్రత కల్పిస్తామని తెలిపారని, ఇంతవరకు ఉద్యోగ భద్రత కల్పించలేదని ఈ ప్రభుత్వంలోనైనా మా కష్టాన్ని గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మీటర్‌రీడింగ్ ఉద్యోగులు మద్దెల ప్రసాద్, శివకుమార్, రఫి, బాబురావులు, తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మోసం చేశారు



**నెల్లూరు రూరల్, మార్చి 18, ప్రభాతవార్త :** అసెంబ్లీ వేదికగా మహిళా సాధికారత గురించి సీఎం చంద్రబాబు మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షు రాలు లక్ష్మి సునంద మండిపడ్డారు. మహిళలను నమ్మించి మోసం చేస్తున్న చంద్రబాబుకు మహిళా సాధికారతపై మాట్లాడే అర్హతే లేదని అన్నారు. వైయస్ జగన్ హయాంలోనే రాష్ట్రంలో మహిళలకు ఆర్థిక స్వావలంభన సాధ్యపడిందని అన్నారు. ఇంకా ఆమె ఏమన్నారంటే ఎన్నికల్లో మహిళలకు హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత చంద్రబాబు వాటిని పూర్తిగా విస్మరించారు. గతంలో వైయస్ జగన్ స్కూళ్ళలో డ్రాప్ అవుట్స్‌ను తగ్గించేందుకు గానూ అమ్మ ఒడి పథకాన్ని తీసుకువచ్చారు. దానిని చూసి కాపీ కొట్టి తల్లికి వందనంను కూటమి పార్టీలు ప్రకటించాయి. తీరా అధికారంలోకి వచ్చిన తరువాత కూడా ఈ పథకాన్ని అమలు చేయకుండా నీరుగారుస్తున్నారు. తల్లికి వందనంకు ఏడాదికి వాస్తవానికి రూ.13వేల కోట్లు అవసరం కాగా తాజాగా 2025 - 26 ఆర్థిక సంవత్సరంకు బడ్జెట్‌లో రూ.8200 కోట్లు కేటాయించారు. ప్రస్తుతం కొనసాగుతున్న 2024 - 25 సంవత్సరానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. పొరుగు రాష్ట్రాలను చూసి కూటమి పార్టీలు మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రకటించాయి. ఆయా రాష్ట్రాల్లో అధికారంలోకి రాగానే ఈ పథకాన్ని అక్కడి ప్రభుత్వాలు అమలు చేశాయి. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదినెలలు అవుతున్నా మహిళలకు ఉచిత బస్సు అనే ఊసే ఎత్తడంలేదు. అలాగే ఆడబిడ్డ నిధి పేరుతో 1860 సంవత్సరాల లోపు ఉన్న వారికి ప్రతినెలా రూ.1500 ఇస్తామంటూ ప్రకటించి, ఈ రోజుకూ వారికి బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. ఇల్లు వదిలి బయటకు వెళ్ళి పనిచేసుకోలేని మహిళలకు తమ ఊరిలో , తమ ఇంటికి చుట్టుపక్కల వలంటీర్‌గా పనిచేసుకుంటూ నెలనెల 5000 రూ గౌరవవేతనం పొందుతూ ఆర్థిక బద్రత పొందుతున్న మహిళలను మీకు 10000 ఇస్తాం కూటమికి ఓటు వేయమని చెప్పి ఇప్పుడు అసలు ఉద్యోగమే లేకుండా చేసి వారి కడుపుకొట్టడం న్యాయమా అని అడుగుతున్నామన్నారు.

## ఊటుకూరు గ్రామంలో భూకొనుగోలు పథకంలో అక్రమాలు వెలికితీయాలి

### దళితసంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు యస్ మల్లి డిమాండ్



**కావలి, మార్చి18 ప్రభాతవార్త :** విడవలూరు మండలం ఊటుకూరు గ్రామంలో భూకొనుగోలు పథకంలో అక్రమాలను వెలికితీయాలని లేకుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళతామని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు యస్.మల్లి డిమాండ్ చేశారు. కావలి పట్టణం రైల్వేరోడ్డులోని జర్నలిస్ట్‌క్లబ్‌లో మంగళవారం బాధితులతోకలిసి మల్లి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లి మాట్లాడారు. భూకొనుగోలు పథకం ద్వారా కొనుగోలు చేసిన 90 ఎకరాల భూఆక్రమణను వెలికితీసి ఎస్‌సిలకు అప్పచెప్పాలన్నారు. లేనియెడల శనివారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళతామని హెచ్చరికలు చేశారు. విడవలూరు మండలంలోని ఊటుకూరు దళితవాడ కాపురస్తులకు ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా 2018లో సర్వేనెంబరు 1288, 1294లో మొత్తం 90 ఎకరాల 86 సెంట్లభూమిని 91 మంది లబ్దిదారులకు ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. కొనుగోలుచేసిన ఆ భూమిని అల్లూరు సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ చేకుకుని 7కోట్ల 49లక్షల 50వేల 500ల రూపాయలు రైతులకు కూడా చెల్లించారని ఆయన తెలిపారు. కాని, అప్పటినుంచి రెవిన్యూ కార్యాలయంచుట్టూ తిరుగుతున్నా సర్వేచేసి ఆ భూములను దళితులకు చూపించలేదన్నారు. రైతుల దగ్గర నుంచి భూములు కొనుగోలుచేసినా తిరిగి ఆ రైతులే సాగుచేసుకుంటున్న పరిస్థితి అక్కడ ఉందన్నారు. రెవిన్యూ అధికారుల చుట్టూ చెప్పులరిగేలా ఎన్నిసార్లు తిరిగినా రైతులతో కుమ్మక్కై ఎస్‌సిల కోసం కొనుగోలుచేసిన భూములను ఇప్పటివరకు ఎస్‌సిలకు అప్పచెప్పలేదన్నారు. అయితే, ఎస్‌సి కార్పొరేషన్‌వారు లబ్దిదారులకు ఇచ్చిన భూములతాలూకా డబ్బులు కట్టమని వత్తిడి తెస్తున్నారన్నారు. అటు డబ్బులు కట్టలేక, ఇటు భూములు స్వాధీనం చేసుకోలేక వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ఆ భూములను సర్వేచేసి ఎస్‌సిలకు పంచిపెట్టాలని లేనియెడల ఉద్యమం ఉధృతం చేస్తామని యస్.మల్లి హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘర్షణ సమితి నాయకులు రెబ్బా పాపారావు, అద్దంకి కార్తీక్, జరుగుమల్లి విజయరత్నం, జెడ్డా వాసు, తదితరులు పాల్గొన్నారు.

## కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ప్రారంభం



**ఉలవపాడు ,మార్చి 18, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలంలోని కరేడు పాతాళం వెంకటసుబ్బయ్య శ్రేష్టి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్లను ప్రారంభించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొన్నూరు శ్రీనివాసులు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వ పీఎంశ్రీ పథకంలో భాగంగా పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులతో క్రమశిక్షణ, దేశభక్తి, స్వీయ రక్షణ, సేవ గుణం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో భాగంగా పాఠశాలలో 16 మంది బాలురుతో స్కౌట్స్ యూనిట్‌ను అలాగే 16 మంది బాలికలతో గైడ్స్ యూనియన్‌ను ప్రారంభించారు. స్కౌట్స్ యూనిట్ కెప్టెన్ గా పాఠశాల ఇంగ్లీష్ ఉపాధ్యాయులు ఐ.రవిచంద్ర గైడ్స్ యూనిట్ కెప్టెన్‌గా బైలాజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలు వి.ప్రసన్న లక్ష్మీ వ్యవహారిస్తారన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ సర్టిఫికేట్ పొందిన వారికి విద్యా అవకాశాలలో 0.5 శాతం ఉద్యోగ అవకాశాలలో 2 శాతం రిజర్వేషన్ సౌకర్యం కలదని కావున పాఠశాల బాల బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వ్యక్తిగత అభివృద్ధితో పాటు రిజర్వేషన్ సౌకర్యం వినియోగించుకోవాలని తెలియజేశారు. పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్లు ప్రారంభించడం పట్ల పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ కోటం బాలేశ్వరరావు, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## వ్యవసాయ శాఖ సలహాలు సూచనలు పాటించాలి



**కోవూరు, మార్చి 18 ప్రభాతవార్త :** రానున్న ఎడగారులో వరి సాగు చేసే రైతులు తప్పనిసరిగా వ్యవసాయ సలహాలు, సూచనలు పాటించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత అన్నారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీలోని రైతు సేవా కేంద్రంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎడగారు వరి సాగులో దుక్కి చేసే సమయంలో ప్రస్తుతం పొలంలో ఉన్న కొయ్యకాళ్లు బాగా కుళ్లేటట్లు దుక్కి చేసుకోవాలన్నారు. సగం కుళ్లినట్లయితే వరి నాట్లు వేసే సమయంలో పైరు దెబ్బతినే అవకాశం ఉందన్నారు. ఎండవేడిమికి భూమిలో ఉన్న దుబ్బులు దెబ్బతినే అవకాశం ఉంటుందన్నారు. ఈ కారణంగా లవణాలు పైకి వచ్చి లవణ సాంద్రత పెరిగి నాట్లు చనిపోయే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని భూమిలోని సేంద్రియ పదార్థాం బాగా కుళ్లిన తర్వాత మాత్రమే వరి నాట్లు వేసుకోవాలన్నారు. పశువుల ఎరువును ఎండకు బాగా కుప్పలు కుప్పలుగా పోయకూడదన్నారు. భూమిలో భాస్వరం ఎరువు ఎక్కువగా ఉంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎడగారుకు భాస్వరం ఎరువు బాగా తగ్గించి వేసుకోవాలన్నారు. మురుగు ఎక్కువగా ఉన్న పొలాల్లో సింగిల్ సూపర్ పాస్ఫేట్, అమ్మోనియం సల్ఫేట్ వంటి ఎరువులను రైతులు వాడకూడదన్నారు. ప్రస్తుతం వ్యవసాయ సాగు చేసే రైతులందరూ రిజిస్ట్రేషన్ చేయించుకుని యూనిక్ నెంబర్ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారిణి ఇందిరావతి, గ్రామ వ్యవసాయ సహాయకులు చాద్విక, గ్రామ రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## ప్లాస్టిక్ రహిత గ్రామంగా ప్రజలు సహకరించాలి



**కోవూరు, మార్చి 18 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని గ్రామ సర్పంచ్ లక్ష్మీకుమారి తెలిపారు. ఈ మేరకు మంగళవారం గ్రామంలో గ్రామస్తులు, సచివాలయ ఉద్యోగులతో కలిసి ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వలన అనేక ఇబ్బందులు ఉన్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ప్లాస్టిక్‌ను పూర్తిగా నిర్మూలించేలా చర్యలు చేపట్టిందని, గ్రామస్తులు కూడా స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి తమవంతుగా సహకారం అందించాలని పాటూరు నీటి సంఘం ఉపాధ్యక్షుడు లక్ష్మీనరసారెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా మారాలని చొరవ తీసుకుంటున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్లాస్టిక్ వాడకం తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు సుమిత్రమ్మ, పంచాయతీ కార్యదర్శి నాయబ్, తదితరులు ఉన్నారు. అనంతరం గ్రామ పురవీధుల్లో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి కృషి చేస్తామని గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు పాలాభిషేకం




**నెల్లూరు సిటీ, మార్చి 18, ప్రభాతవార్త :** 30 ఏళ్ల ఎస్సీ వర్గీకరణ ఉద్యమ ఆకాంక్షను నెరవేరుస్తూ రాష్ట్ర క్యాబినెట్లో వర్గీకరణను ఆమోదించడంపై నెల్లూరు నగరంలో సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పందింటి సుబ్బయ్య ఆధ్వర్యంలో మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా వర్గీకరణ ఉద్యమంలో ఎం తోమంది మాదిగలు ప్రాణాలు కోల్పోయారన్నారు. పోరాటం నేటికీ ఫలించి చంద్రబాబు నాయుడు క్యాబినెట్లో పెట్టి ఆమోదించారని త్వరలోనే అసెంబ్లీలో కూడా ఈ బిల్లుకు ఆమోదం తెలుపుతుందన్నారు. ఈ బిల్లు ఆమోదం పొందితే మాదిగలు జీవితాంతం టిడిపికి కృతజ్ఞతగా ఉంటారన్నారు. వర్గీకరణ తర్వాతే రాష్ట్రంలో గ్రూపు 1, గ్రూప్ 2 డిఎస్సీతో పాటు ఇతర ఉద్యోగ నియామకాలను నియామకాలను చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేతలు కుడుముల సుబ్బారావు, విజయ్ కుమార్, ఆనందరావు, పలిగిలి చిన్నయ్య, కువ్వారపు నాగేశ్వరరావు, గడ్డం శేఖర్, కన్యకేశ్వరరావు, డేనియల్, పెంచలమ్మ, కామేష్, భాస్కర్, మోహన్, దాసు, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పోలేరమ్మ తల్లికి పొంగళ్ళు

**డాక్యుమెంటు పోయినది**
మా తండ్రి లేట్ మొగల్ అజీంబేగ్ 26.11.1992 తేదీన దస్తావేజు నెం.2464/1992గా కావలి సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిష్టరు సెటిల్మెంటు పత్రము ద్వారా నాకు సంక్రమించిన కావలి టౌన్ గొళ్ళమూడి వారి వీధి డోరు నెం.8-24-10కి సమీపములోని 18¼ అంకణములకు సంబంధించిన ఒరిజినల్ విక్రయ పత్రము నేను 15.2.2025 తేదీన కావలి టౌన్ తుఫాన్ నగర్ నుండి ఉదయగిరి రోడ్డు వద్దకు వచ్చు చుండగా పోయినది. దొరికినవారు తెలియజేయగలరు.
MOGHAL VASIM, Cell: 8801129559



**బుచ్చి మార్చి 18 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం కోనేటిమిట్టలోని పోలేరమ్మ తల్లికి మంగళవారం మహిళలు పెద్దఎత్తున చద్ది తీసుకొని వచ్చిపోశారు. అమ్మవారిని వేప మండలు, పూలతో అలంకరించారు. అనంతరం భక్తులకు పొంగలి ప్రసాదంగా అందజేశారు. ఈకార్యక్రమంలో మహిళలు పెద్దఎత్తున పాల్గోన్నారు. ఈవిధంగా చేస్తే అమ్మవారు గ్రామాన్ని కాపాడుతుందని సుభిక్షతంగా ఉంచుతుందని ప్రజల అపార నమ్మకం.

## డ్రైనేజీ ఏర్పాటుకు స్థల పరిశీలన



**కోవూరు, మార్చి 18 ప్రభాతవార్త :** కోవూరు మండలం పాటూరు పంచాయతీ నార్తు పల్లిపాలెం గ్రామంలో మురుగునీరు పోయేందుకు సరైన కాలువలు లేక రహదారిలో ఈ నీరు వస్తున్నాయని ఆ ప్రాంత వాసులు సోమవారం తహసీల్దార్‌కు విన్నవించారు. ఈ మేరకు సమాచారం తెలుసుకున్న ఈవోపీఆర్డీ శ్రీనివాసులు ఆ ప్రాంతానికి చేరుకుని ఈ మురికినీరు పోయే మార్గాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి సుగుణ ఉన్నారు.

## జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి




**కోవూరు, మార్చి 18 ప్రభాతవార్త :** నిరుద్యోగ యువతీ యువకులు డిగ్రీ కళాశాలలో నిర్వహించే జాబ్‌మేళాను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీప్రసూన తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ నేతాజీనగర్‌లో ఉన్న వైకేఆర్‌అండ్‌కే డిగ్రీ కళాశాలలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ , ఎంప్లాయిమెంట్ ఆఫీస్, సీడాప్ సంయుక్తంగా జాబ్‌మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ జాబ్‌మేళాకు ప్రముఖ కంపెనీలు రావడం జరిగిందని, ఈ ఇంటర్వ్యూలో 65 మంది హాజరు కాగా.. అందులో 31 మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన వారిని వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్‌ప్రసాద్‌రెడ్డి, డీఎస్‌డీఏ అబ్దుల్ ఖయ్యూంలు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

## సంకల్ప పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి




**కోవూరు, మార్చి 18 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి మహిళ పారిశ్రామికవేత్త కావాలనే సదుద్దేశంతో సంకల్పించిన ఒక కుటుంబానికి ఒక వ్యాపారవేత్త కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కృషీ విజ్ఞాన కేంద్రంకు సంబంధించిన డాక్టర్ ఆర్. సుజాత రెడ్డి తెలిపారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా సంకల్ప పథకంపై పొదుపు మహిళలకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెత్త నుంచి సంపదను సృష్టించడంలో భాగంగా అరటి బోధల నుంచి తీసిన నార ద్వారా బ్యాగులు, చీరలు, గృహోపకరణాలకు మొదలైనవి తయారు చేయుటకు ఒక్కొక్క బ్యాచ్‌కు మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇటువంటి మంచి అవకాశాలను పొదుపు మహిళలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని అభివృద్ధిలోకి రావాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఆశయమన్నారు. డీఆర్‌డీఏ ద్వారా అందించే ఈ శిక్షణ కార్యక్రమాలను ప్రతి పొదుపు మహిళ పాల్గొని శిక్షణను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. లైవ్‌లీ హుడ్ ఏపీఎం నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ మహిళాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో ఇస్తున్న వనరులను వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏపీఎం సుబ్బరాజు, సీసీలు రాజశేఖర్, శోభ, రాము, చైతన్య బాబులు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర అధ్యక్షులు కల్పన, తదితరులు ఉన్నారు.

## వైభవంగా శ్రీ వల్లీ దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర కళ్యాణం



**కోవూరు, మార్చి 18 ప్రభాతవార్త :** కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో 30వ వార్షికోత్సవ సందర్భంగా మంగళవారం స్వామివారి కళ్యాణం కార్యక్రమాన్ని కడుకమనీయంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రాతఃకాలమునే స్వామివారికి గణపతి పూజ, సహస్ర నామార్చన తదితర కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని ప్రత్యేకంగా విద్యుద్దీపాలతో అలంకరించారు. కళ్యాణం కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వాహకులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్తలు వెంకటేశ్వర్లు, శేషురెడ్డి, సుబ్బారెడ్డి, శాంతమ్మ తదితరులు ఉన్నారు.

## పుచ్చలపల్లికి కొండ్రెడ్డి అశ్రునివాళి



**నెల్లూరు రూరల్, మార్చి 18, ప్రభాతవార్త :** మండల వైస్సార్సీపీ కన్వీనర్ పుచ్చలపల్లి రాంప్రసాద్ రెడ్డి తండ్రిగారు పుచ్చలపల్లి ఆదిశేషారెడ్డి కాలంచేసిన నేపథ్యంలో మంగళవారం నెల్లూరు విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి అశ్రునివాళ్లు అర్పించారు. పెనుబర్తి గ్రామంలో పుచ్చలపల్లి ఆదిశేషారెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించి ఆయన పవిత్రఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్దిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి తెలియజేశారు. పుచ్చలపల్లి ఆదిశేషారెడ్డి పార్థివదేహానికి నివాళులు అర్పించిన వారిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎంబేటి ఏసు నాయుడు, సిహెచ్ హరిబాబు యాదవ్ తదితరులు ఉన్నారు.

## బుచ్చి తహసిల్దారుని, వవ్వేరు బ్యాంకు సిఇఒని సన్మానించిన రైతులు



**బుచ్చి మార్చి 18 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లుని, వవ్వేరు బ్యాంకు సిఇఒ శ్రీనివాసులుని మండలంలోని రైతులు శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా నాయకులు చేవూరు వినయ్‌నారాయణ మాట్లాడుతు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదేశాలు తూచా తప్పకుండా పాటిస్తు ట్రాన్స్‌పోర్టు లారీలు ఏర్పాటు చేసి దళారులకు ఎటువంటి అవకాశం లేకుండా రైతులకు ఎంతో మేలు చేశారని ఆయన అభినందించారు. రైతులు ప్రభుత్వం ప్రకటించిన ధరకు ధాన్యాన్ని అమ్ముకునేందుకు తహసిల్దారు, వవ్వేరు బ్యాంకు సిఈఒ శ్రీనివాసులు పూర్తి స్థాయిలో కృషి చేశారని వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అలాగే మినగల్లు టిడిపి నాయకులు కాటంరెడ్డి సురేష్‌రెడ్డి, బొర్రురాము, పంచేడు నాయకులు అమర్‌నాద్‌రెడ్డి మాట్లాడుతు తహసిల్దారు వెంకటేశ్వర్లు రాత్రి 11 గంటలకు కూడా ఫోన్ చేస్తే స్పందిస్తున్నారని, రైతులకు ఎంతో మేలు చేశారని అన్నారు. సిఇఒ శ్రీనివాసులు రైతుల ధాన్యానిని నగదు చెల్లింపు విషయంలో కీలకంగా వ్యవహరించారని రైతుందరు ఆనందంగా ఉన్నారని అభినందించారు. అనంతరం తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు మాట్లాడుతు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన సమయంలో కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ ఇబ్బందుల్ని జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లిన వెంటనే వారు స్పందించారని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్న ట్రాన్స్‌పోర్టు లారీలకు జిపిఎస్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రైతులు కూడా తమకు పూర్తి స్థాయిలో సహకరించారని అందువల్ల వారికి పూర్తి స్థాయిలో న్యాయం చేయగలిగామని చెప్పారు. ఎంపిడిఒ శ్రీహరి, వ్యవసాయాధికారి సురేంద్రరెడ్డి, తమకు అన్ని విధాల సహకరించారని తెలిపారు. అయితే ఈ మండలంలో రైతులు ధాన్యం ఆరబోసుకునేందుకు కళ్ళాలు లేక ఇబ్బంది పడుతున్నారు. ఈవిషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దృష్టికి తీసుకొని వెళతానని ఆయన హామి ఇచ్చారు. మండలంలో ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయగలిగామని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మండలంలోని రైతులు పాల్గొన్నారు.

## వినాయకునికి ఇత్తడి కవచాలు వితరణ



**కోవూరు, మార్చి 18 ప్రభాతవార్త :** కోవూరులోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో వెలసి ఉన్న వినాయక విగ్రహానికి కోవూరు మండలం పడుగుపాడు గ్రామానికి చెందిన పోలు మస్తాన్‌రెడ్డి, ఇందిరమ్మ దంపతులు సుమారు 40 వేలు విలువ చేసే స్వామివారికి సంబంధించిన ఇత్తడి కవచాలను అందజేశారు. దాతలను ఆలయ ప్రధాన అర్చకులుచ నాగరాజు స్వామి ప్రత్యేకంగా అభినందించారు.

## వైభవంగా గణపతికి అభిషేకం



**కోవూరు, మార్చి 18 ప్రభాతవార్త :** కోవూరులోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో వెలసి ఉన్న శ్రీ వినాయకునికి మంగళవారం సంకటహర చతుర్థీ పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారికి అత్యంత వైభవంగా పాలాభిషేకం కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృతాభిషేకం కూడా అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం దాత పోలు మస్తాన్‌రెడ్డి, ఇందిరమ్మ దంపతులు ఇచ్చిన కవచాలను స్వామివారికి ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చేనేతల పెన్నిదిలు వేమిరెడ్డి దంపతులు



**కోవూరు, మార్చి 18 ప్రభాతవార్త :** చేనేతలను మరింత అభివృద్ధి పథంలో పయనింపజేసేందుకు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు ప్రత్యేక దృష్టి సారించి చేనేతల కోసం పాటూరు, గుమ్మలదిబ్బ ప్రాంతంలో మినీ క్లస్టర్ ఏర్పాటుకు కృషి చేశారని, ఇందుకు వా రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని టీడీపీ చేనేత నాయకులు కేవీ శేషయ్య తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లా డుతూ గత ఐదేళ్లుగా చేనేతల వృత్తి ఉపాధిని గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడంతో వారి బతుకులు అంధకారం అయ్యాయ న్నారు. ఈ నేపథ్యంలో గత సాధారణ ఎన్నికల్లో చేనేతలకు మంచి రోజులు తీసుకొస్తామని అప్పట్లో వేమిరెడ్డి హామీ ఇచ్చా రు. ఈ నేపథ్యంలో వారి విజయంలో చేనేతలు కీలకపాత్ర పోషించారు. ఇటీవల కోవూరు ఎమ్మెల్యే చేనేత లకు సంబంధించిన పలు విషయాలను అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర మంత్రి మండలి చేనేతలకు అండగా ఉంటూ వారికి 200 యూనిట్ల విద్యుత్‌ను రాయితీగా ఇవ్వాలని ఆమోదించడం శుభ పరిణామన్నారు. అదేవిధంగా చేనేత కార్మికులకు ఆరోగ్య భీమా కల్పించి కొత్తగా ఏర్పాటు చేయబడిన సహకార సొసైటీలకు ముడిసరుకుల సరఫరా , ఉత్పత్తి చేసిన వస్త్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వీవర్స్ కాలనీలు ఏర్పాటు చేసి వారికి అధునాతన శిక్షణ అందజేయాలని రాష్ట్ర మానవ వనరుల, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గంలో టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటుకు శ్రీకారం చుట్టా రన్నారు. ఈ పరిస్థితుల్లో చేనేత కార్మికుల కోసం కొత్తగా 175 నియోజకవర్గాల్లో 45 సొసైటీలు ఏర్పాటు చేస్తే అందులో మూడు సొసైటీలు కోవూరు నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ప్రోత్సా హానికి నిదర్శనం అని చేనేతలు కొనియాడుతున్నారన్నారు. ఇప్పటికే పాటూరు, గుమ్మల దిబ్బ ప్రాంతాల్లో మినీ క్లస్టర్ ఏర్పాటు ద్వారా 76 లక్షలు నిధులు కేంద్ర ప్రభుత్వం సమకూర్చి చేనేతల పక్షపాతిగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నిలిచిపోయారన్నారు. రానున్న రోజుల్లో చేనేతల కోసం వీవర్స్ ఫెసిలిటీ కేంద్రం ఏర్పాటు ద్వారా మార్కెటింగ్ సదుపాయాలకు చేనేత రంగాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు వేమిరెడ్డి దంపతులు కృషి చేస్తారని నమ్మకం చేనేతలకు ఉందన్నారు.

## చేపట్టే పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి



కోవూరు, మార్చి 18 ప్రభాతవార్త : పీఎం శ్రీ పథకం కింద రాష్ట్రంలో 850 ఉన్నత పాఠశాలల్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, చేపట్టే ఈ పనుల్లో నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలని సమగ్ర శిక్ష అడిషనల్ ఎస్‌పీడీ రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పీఎం శ్రీ పథకం కింద చేపడుతున్న పలు అభివృద్ధి పనులను ఆయన నిశిత పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఈ పాఠశాలలో పీఎం శ్రీ పథకం కింద బాస్కెట్ బాల్ కోర్టు నిర్మాణం, ఖోఖో కోర్టు నిర్మాణంతో పాటు కెమెస్ట్రీ ల్యాబ్ నూతన భవన నిర్మాణ పనులు చేపడుతున్నారన్నారు. అదేవిధంగా విద్యార్థుల్లో దాగి ఉన్న సైన్స్ నైపుణ్యాలను మరింత వెలికి తీసేందుకు ఈ పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ల్యాబ్‌లో ఉన్న వస్తువుల ద్వారా నూతన ఆవిష్కరణలకు సంబంధిత ఉపాధ్యాయులు దృష్టి సారించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థుల్లో కంప్యూటర్ సామర్థ్యాలను మరింత పెంచేందుకు పాల్ ల్యాబ్‌లు కూడా ఈ పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని వీటి ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను మరింత పదును పెట్టేలా సంబంధిత ఉపాధ్యాయులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం పీఎం శ్రీ కింద మంజూరైన నిధులను మార్చి నెలాఖరులోగా ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి వ్యయం చేసేలా సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. నెల్లూరు జిల్లాలో పీఎం శ్రీ పథకం కింద తొలిదశలో 39 పాఠశాలలు, మలి దశలో 3 పాఠశాలలు మొత్తం 42 పాఠశాలలు ఈ పథకం కింద ఎంపిక కావడం జరిగిందన్నారు. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చేపట్టే అభివృద్ధి పనులు మరింత వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన అటల్ టింకరింగ్ ల్యాబ్‌లో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలన చేపట్టారు. అంతకుముందు బాస్కెట్ బాల్ కోర్టు నిర్మాణ పనులు కూడా పరిశీలించి మరింత నాణ్యతగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సమగ్రి శిక్ష ప్రాజెక్టు ఆఫీసర్ వెంకటసుబ్బయ్య, ఏఎంవో సుధీర్‌బాబు, ఏపీసీ ప్రసాద్, ప్రధానోపాధ్యాయిని యూస్నీరాణి, మండల విద్యాశాఖ అధికారి -2 వై. చెంచులక్ష్మమ్మ, ఫిజికల్ డైరెక్టర్ దేవిక, గీతామాధురి, భారతి, ఉన్నారు.

## ధాన్యానికి గిట్టుబాటు ధర లేక సతమతమవుతున్న రైతులు

**- రైతులతో కలిసి ధాన్యం అమ్మకాలను పరిశీలించిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి**



**ముత్తుకూరు, మార్చి 18, ప్రభాతవార్త** ధాన్యానికి గిట్టుబాటు ధర లేక రైతులు సతమతమవుతున్నారని, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రకటనలకే పరిమితమైందని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పోతునాయుడుదిబ్బ, దమ్మాయిపాళెం గ్రామాలలో పర్యటించి, రైతులతో కలిసి ధాన్యం అమ్మకాలను మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా కాకాణి గోవర్ధన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లపై దృష్టి పెట్టే నాధుడే కరువయ్యారని రైతులు వాపోతున్నారని అన్నారు. ధాన్యం ధరలు రోజు రోజుకీ దిగజారడంతో, తమ పరిస్థితి దయనీయంగా మారుతుందని రైతుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. గత సంవత్సరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పుట్టి (850 కేజీల) ధాన్యం 24 వేలకు అమ్మితే, నాడు 15 వేలకు అమ్ముకోవల్సిన దుస్థితి ఏర్పడిందంటూ రైతులుఆందోళన వెల్లబుచ్చారు. కూటమి ప్రభుత్వంలో రైతుల అష్ట కష్టాలు పడుతున్నారని ఎరువులు అందక నానా ఇబ్బందులు పడి, అధిక ధరలకు ఎరువులు కొని, నేడు పండిన పంటలు కొనక, తీవ్రంగా నష్టపోయామంటూ రైతులు తమ కష్టాలు ఏకరువు పెడుతున్నారన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి, గిట్టుబాటు ధర కల్పించి, తమని ఆదుకోకపోతే, ఆత్మహత్యలే శరణ్యమంటూ కౌలు రైతులు వాపోతున్నారన్నారు. చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలు అందిస్తామని ఓట్లు వేయించుకొని తమని మోసం చేశాడంటూ మహిళా వ్యవసాయ కూలీలు మండిపడుతున్నారని ఎద్దేవా చేసారు. కూటమి ప్రభుత్వంలో అన్నదాతలు అష్ట కష్టాలు పడవలసిన దుస్థితి. అన్నదాతలను ఆదుకోవాలని ఏమాత్రం ఆలోచన లేని ప్రభుత్వం చంద్రబాబు ప్రభుత్వం అని అన్నారు. గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో 24 వేల లెక్కన అమ్ముకుంటే, నేడు 15 వేలకు అమ్ముకొని రైతులు ఎకరాకు 40వేలకు నష్టపోతున్నారన్నారు. ఇప్పటికే 10 శాతం మాత్రమే కోతలు పూర్తయ్యాయని, కోతలు ముమ్మరమైతే, రేట్లు మరింత దిగజారే ప్రమాదం ఉందని, అధికారులు కాకి లెక్కలు చెప్పకుండా, క్షేత్రస్థాయిలో రైతుల ఇబ్బందులను గమనించి, ఆదుకోవాలని అన్నారు. మిల్లర్లు పుట్టి (850 కేజీల) ధాన్యానికి రేటు ఇస్తూ, అదనంగా 150 కేజీలు తరుగు పేరిట కొలుచుకోవడం దుర్మార్గమన్నారు. మిల్లర్లు, దళారులు రైతులను దోచుకుంటుంటే అధికారులు చోద్యం చూస్తున్నారని అన్నారు. సోమిరెడ్డి ఏమాత్రం సిగ్గు లేకుండా, బిపిటి ధాన్యానికి గిట్టుబాటు ధర లేదంటూ, అసెంబ్లీలో ప్రకటన చేసి సరిపెట్టుకోవాలని చూస్తున్నాడని విమర్శించారు. అధికార పార్టీ శాసనసభ్యునిగా రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, ఆదుకోవల్సింది పోయి, అసెంబ్లీలో మాట్లాడి సర్దుకుపోవాలనుకోవడం అన్యాయం అన్నారు. సోమిరెడ్డి కోట్లాది రూపాయలు కమిషన్లు కొల్లగొడుతూ, నోట్లు కౌంటింగ్ చేసుకోవడానికి సమయం చాలకపోవడం వల్ల, ప్రజల సమస్యలపై దృష్టి పెట్టలేకపోతున్నాడని అన్నారు. సోమిరెడ్డి ఇసుక, గ్రావెల్, బూడిద, మట్టి అక్రమ రవాణాకు పాల్పడుతూ, వాటి తాలూకు అకౌంట్లు చూసుకోవడంలో బిజీ బిజీగా ఉంటున్నాడన్నారు. సోమిరెడ్డి రైతుల సమస్యలు ఎక్కడ ఉన్నాయో తెలుసుకోకుండా, ఎక్కడ లేఅవుట్లు వేస్తున్నారా! ఎన్ని ఎకరాలు వేస్తున్నారు ఎకరాకు ఎన్ని లక్షలు రాబట్టాలనే ఆలోచనతో నిరంతరం తీరిక లేకుండా గడుపుతున్నాడు. సోమిరెడ్డి సంపాదించిన ఆస్తులతో కుటుంబసభ్యులకు విల్లాలు కొనిపెడుతూ, దోచుకోవడం, దానిని ఎలా దాచుకోవాలనే దాని మీద దృష్టి కేంద్రీకరిస్తున్నాడని తెలిపారు. అవినీతికి అలవాటు పడిన సోమిరెడ్డి రైతులను పట్టించుకోకుండా, గాలికి వదిలేశాడు. అధికారం ఉన్నా, లేకున్నా, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ, కూటమి ప్రభుత్వాన్ని నిలదీస్తాం. రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విషయంలో క్షేత్రస్థాయిలో పర్యటించి, వాస్తవాలను తెలుసుకొని, ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే ధ్యేయంగా, రాబోవు రోజుల్లో రైతులకు అండగా నిలబడి పోరాడుతామన్నారు. ప్రభుత్వం పైన, అధికారులపై ఒత్తిడి పెంచి, రైతులకు ఖచ్చితంగా గిట్టుబాటు ధర కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా కన్వీనర్ మెట్ట విష్ణు వర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు నెల్లూరు శివప్రసాద్, ఎంపీపీ గండవరం సుగుణ, సర్పంచ్ సన్నారెడ్డి హారిక. సన్నారెడ్డి దయాకర్ రెడ్డి. దువ్వూరు సుబ్బరామిరెడ్డి. జడ్పిటిసి బందుల వెంకట సుబ్బయ్య, దూరువారిపాలెం సర్పంచ్ సర్పంచ్ కృష్ణవేణి. పాములు సీనయ్య దువ్వు చంద్రశేఖర్ రెడ్డి. ఎంపీటీసీ మూగా కీర్తి చెంగారెడ్డి. దువ్వూరు కోదండరామిరెడ్డి. ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పార్కులలో వసతులు కల్పించి ప్రజలకుఅందుబాటులోకి తెండి కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, మార్చి 18 ప్రభాత వార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని పార్కులలో పిల్లల ఆట వస్తువులు, జిమ్ పరికరాలు, పచ్చదనం, పెయింటింగ్ తదితర మౌలిక వసతులను కల్పించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కమిషనర్ సూర్య తేజ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కమిషనర్ మంగళ వారం 6వ డివిజన్ పప్పుల వీధి, శెట్టి గుంట రోడ్డు, జీనిగల వీధి తదితర ప్రాంతాలలో పర్యటించారు. ముందుగా పప్పుల వీధి ప్రజా పార్కును కమిషనర్ సందర్శించి పార్కులో పచ్చదనం, ఆట వస్తువులు, పెయింటింగ్ తదితర మౌళిక వసతులను కల్పించాలని చెప్పారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ స్థానిక మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ప్రాంగణాన్ని శుభ్రం చేసి పెయింటింగ్ పనులను చేపట్టాలన్నారు. డ్రైను కాలువల్లో పూడికతీత పనులను క్రమం తప్పకుండా పూర్తి చేయాలని, మురుగు కాలువలలో సిల్ట్ తీసిన వెంటనే రోడ్లపై ఉంచకుండా మురుగు తొలగించేలా చర్యలు చేపట్టాలని హెల్త్ ఆఫీసర్ ను ఆదేశించారు. రోడ్లపై నిరుపయోగంగా నిలిపి ఉన్న వాహనాలను తొలగించేలా పోలీసు విభాగం వారికీ సమాచారం అందించి ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డుపై ఉన్న సి అండ్ డి వేస్ట్, ఆక్రమణలు వెంటనే తొలగించవలసిందిగా టౌన్ ప్లానింగ్ సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. భవన నిర్మాణములో భాగంగా రోడ్లపై, కాలువలలో నిర్మాణ సామాగ్రిని వేసి నీటిపారుదలకు అంతరాయం కలిగించే భవన యజమానులకు నోటీసులు జారీ చేయాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ఆదేశించారు. స్థానిక చేపల మార్కెట్లో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని, నిషేధిత సింగల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు వాడకుండా ప్రత్యామ్నాయం చూసుకునేలా ప్రజలందరికీ అవగాహన కల్పించాలని కమిషనర్ సూచించారు. స్థానిక కార్పొరేటర్ మద్దినేని మస్తానమ్మ, ప్రజా ప్రతినిధులు, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ. రామ్ మోహన్ రావు, అడిషనల్ డైరెక్టర్ హార్టికల్చర్ ప్రదీప్ కుమార్, వెటర్నరీ డాక్టర్ మదన్ మోహన్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రఘురాం, ముజాహిద్దీన్, రెవిన్యూ ఆఫీసర్ ఇనాయతుల్ల, అధికారులు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మార్షల్ ఆర్ట్స్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మార్చి 18 ప్రభాతవార్త:** ఈనెల12వ తేదీన రాష్ట్రస్థాయి కరాటే స్కై మార్షల్ ఆర్ట్స్ పోటీలలో అండర్ 14, అండర్ 11, అండర్ 8, అండర్ 10, క్యాట గిరిలో సుమారు 600 మంది విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో ఏసీ నగర్ శ్రీ చైతన్య స్కూల్ కు చెందిన 25 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో 11 మంది గోల్డ్ మెడల్ ను సాధించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ కార్పొరేషన్ కార్యాలయం కమిషనర్ ఛాంబర్ లో స్కై మార్షల్ ఆర్ట్ నందు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మంగళవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య ఏజీఎం శ్రీకాంత్, ప్రిన్సిపల్ కె రెడ్డి ప్రవీణ్, స్కై మార్షల్ ఆర్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జనరల్ సెక్రెటరీ ఇబ్రహీం షేక్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 20న జెనెక్స్‌విజన్‌లో టిసిఎస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్



**నెల్లూరు, మార్చి18 ప్రభాతవార్త-విద్య** ఈనెల 20న నగరంలోని స్థానిక పార్థసారధి నగర్‌లోని జెనెక్స్ విజన్ బి-స్కూల్‌లో టిసిఎస్ స్మార్ట్‌ప్లేస్‌మెంట్‌డ్రైవ్‌ను నిర్వహించనున్నారని కళాశాల చైర్మన్ వెంగళ్‌రెడ్డి, డైరెక్టర్ కొండల్‌రావులు తెలిపారు. మంగళవారం స్థానిక కళాశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మాట్లాడుతు ఈఎంపికల్లో భాగంగా 20వ తేదీ ఉదయం 8.30 గంటలకు రాత పరీక్ష జరుగుతుందన్నారు. ఈ ఎంపికలకు2024లో బిఎస్సీ కంప్యూటర్స్, బిసిఏ పూర్తిచేసిన విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. ఎంపికల్లో పాల్గొన దలచిన వారు 20వ తేదీ ఉదయం 8 గంటల లోపు రిపోర్టు చేయ్యాల్సి ఉంటుందని, ఈ ఎంపికలను ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోని విద్యార్థులు కూడా ఆరోజు స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని 2024లో బిఎస్సీ కంప్యూటర్స్, బిసిఏ పూర్తిచేసిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ లేఅవుట్లపై అసెంబ్లీలో గళమెత్తిన సోమిరెడ్డి



**తోటపల్లిగూడూరు, మార్చి 18, ప్రభాతవార్త** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇరిగేషన్ కాలువలు రోడ్డు పక్కనఉన్న డ్రైనేజీ కాలువలను సైతం పూడ్చివేసి అక్రమంగా లేఅవుట్లు వ్యాపారం సాగిస్తున్నారని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మంగళవారం అసెంబ్లీలో తన దైన శైలిలో గళం వినిపించారు. ఇరిగేషన్ కాలువలు వదలకుండా అక్రమంగా లేఅవుట్‌లు వేసి వ్యాపారాలు సాగిస్తుంటే ఇరిగేషన్ అధికారులు రెవెన్యూ అధికారులు అసలు ఏంచేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. లేఅవుట్‌ల పేరు తో ఇరిగేషన్ కాలువలను పూడ్చి వేస్తున్నారు. దీని వల్ల రాబోవు భావి తరాలు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని పంట పొలాలకు ఇరిగేషన్ కాలువలే ఆయుపట్టని ఎమ్మెల్యే సోమిరెడ్డి గుర్తు చేశారు. సర్వేపల్లి ని యోజకవర్గంలో ఈ లేఅవుట్‌ల వల్ల ఎంతో మంది రైతులు అలాగే రైతు కూలీలు ఇరిగేషన్ కాలువలు కింద పంట పండించుకునే రైతులు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని ఈ విషయమై కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు ఉన్న ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు ఏ మాత్రం పట్టించు కోకుండా చోద్యం చూస్తున్నారని, అసెంబ్లీలో సోమిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే సర్వేపల్లి నియోజకవర్గంలోని తోటపల్లిగూడూరు మండలం వెంకన్నపాలెం పంచాయతీలో ఉన్న నీటి సంఘం అధ్యక్షులు చింతా సీతా రామయ్య



మాట్లాడుతూ సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమో హన్‌రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యలపై అసెంబ్లీ సమావేశాలలో ఎన్నో సార్లు గలమెత్తి మాట్లాడుతున్నారని, అలాగే మంగళవారం ప్రత్యేకించి మాకు సం బందించిన ఇరిగేషన్ కాలువలపై ఆక్రమణల గురించి అసెంబ్లీలో మాట్లాడినందుకు ఆయనకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

## బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు

**- మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి కె.సిహెచ్.రామారావు**



**నెల్లూరు క్రైమ్, మార్చి 18, ప్రభాత వార్త :** సమాజంలోని మహిళలు, బాలికల పట్ల ఎవరైనా అమర్యాదగా అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి కే.సి హెచ్ .రామారావు తెలిపారు. జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు నెల్లూరు దర్గామిట్ట లోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల మంగళవారం విద్యార్థినీలకు నిర్వహించిన అవగాహన సదస్సులో డిఎస్పీ పాల్గొని మాట్లాడారు. సమాజం లో మహిళలపై జరుగుతున్న నేరాలు, మహిళలు, బాల బాలికల సంరక్షణ చర్యలు, బాల్యవివాహాలు, ఫోక్సో యాక్ట్, మానవ అక్రమరవాణా, మాదకద్రవ్యాల దుర్వినియోగం, చైల్డ్ పోర్నోగ్రఫీ, సైబర్ క్రైమ్‌లపై కళా శాల విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్. ఏసుదాసు , సెట్నెల్ సిఈఓ ఎ. నాగేశ్వరావు, మహిళ పోలీస్ స్టేషన్ సి.ఐ సి. కృష్ణారెడ్డి, యాంటీ హ్యూ మన్ ట్రాఫికింగ్ యూనిట్ ఎఎస్ఐ వై . శ్రీహరి, సిబ్బంది కె.ప్రసాద్, టీవీఎస్ రాంబాబు పాల్గొన్నారు.

## కిడ్నీలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

**- హెచ్చరించిన మెడికవర్ వైద్యులు**



**నెల్లూరు, మార్చి 18, ప్రభాతవార్త-వైద్యం** శరీరం మొత్తానికి ఎంతో ముఖ్యమైన రక్తాన్ని శుద్ధిచేసే కిడ్నీలను ఆరోగ్యంగా ఉం చుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉం దని నెల్లూరు మెడికవర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యురాలజిస్టు డాక్టర్ గోకుల నచికేత్, సీనియర్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ మా ధవ్ దేశాయ్ సూచించారు. ప్రపంచ కిడ్నీ మాసోత్సవం సందర్భంగా మంగళవారం వారు హాస్పిటల్‌లో మీడియాతో మాట్లాడారు. ముందుగా యూరాలజిస్టు డాక్టర్ గోకుల్ నచికేథ్ మాట్లాడుతూ రక్తాన్ని వడపోసే కిడ్నీలు దెబ్బతింటే దాని ప్రభావం శరీరమంతా ఉంటుందని, వివిధవ్యాధులు సోకే ప్రమాదం ఉందని అన్నారు. కిడ్నీకి సమస్య తలెత్తిన వెంటనే గుర్తించి చికిత్స తీసుకుంటే పూర్తిగా నయమయ్యే అవకాశం ఉందన్నారు. కాళ్లలో వాపు, నిరంతరం అలసటగా ఉండటం లాంటి లక్షణాలు కిడ్నీ వ్యాధులకు సూచికలని పేర్కొన్నారు. అనేక మందికి ఎలాంటి లక్షణాలు లేకుండా కూడా కిడ్నీ వ్యాధులు బయటపడుతున్నాయని, షుగర్ లేని వారికి కూడా కిడ్నీ సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని డాక్టర్ గోకుల్ నచికేథ్ హెచ్చరించారు. మెడికవర్ సీనియర్ నెఫ్రాలజిస్టు డాక్టర్ మాధవ్ దేశాయ్ మాట్లాడుతూ భారతదేశంలో దీర్ఘకాలిక కిడ్నీల వ్యాధులు క్రమంగా పెరుగుతున్నాయని, గత దశాబ్దంలో వేలాది మంది మరణానికి కిడ్నీ వ్యాధులు కారణమయ్యాయని చెప్పారు. మధుమేహం, అధిక రక్తపోటు ఉన్న వారు ఎక్కువగా కిడ్నీ వ్యాధుల భారిన పడుతున్నారని, మధుమేహం అధిక రక్తపోటు ఉన్న వారు కిడ్నీ రోగాలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ ఏడాది మీ మూత్రపిండాలు ఆరోగ్యంగా ఉన్నాయా, ముందస్తు పరీక్షలు చేయించుకోండి, ఆరోగ్యంగా ఉండండి అనే థీమ్‌తో ప్రజలకు కిడ్నీ వ్యాధులపై వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వ హిస్తామని డాక్టర్ మాధవ్ దేశాయ్ పేర్కొన్నారు. మధుమేహం, అధిక రక్తపోటు ఉన్నవారు క్రమం తప్ప కుం డా కిడ్నీ స్కీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. శరీరానికి అవసరమైన మంచినీరు తాగడం, రక్తపోటును, మధుమేహాన్ని నియంత్రణలో ఉంచుకోవడం, నొప్పిని తగ్గించే టాబ్లెట్స్‌ను అధికంగా వాడ టాన్ని తగ్గించడం ద్వారా కిడ్నీ రోగాల భారిన పడకుండా ఉండవచ్చని చెప్పారు. నెల్లూరు మెడికవర్ హా స్పిటల్‌లో కిడ్నీ స్క్రినింగ్ పరీక్షలు తక్కువ ఫీజుకే చేస్తున్నామని కిడ్నీ వ్యాధులకు అధునాతనమైన చికిత్సలు అందుబాటులో ఉన్నాయని మెడికవర్ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ మాధవ్ దేశాయ్ విజ్ఞప్తి చేశారు.

## పోస్టాఫీసులో జరిగిన అవినీతి లెక్కలు తేలేనా..?

**- పాలసీ గడువు ముగిసిన పట్టించుకోని బీపీఎం**




**వరికుంటపాడు, మార్చి 18, ప్రభాతవార్త** గ్రామీణ స్థాయిలో చిన్నపాటి మొత్తాల పొదుపుల కోసం పోస్టల్ డిపార్టుమెంట్లో పాలసీలు లబ్దిదారులు పాలసీలు గడువు ముగిసిన నగదు తీసుకోవాలంటే ఆ బీపీఎం చుట్టూరా సంవత్సరాల తరబడి తిరగాల్సి వస్తుందంటూ మండలంలోని తూర్పుబోయమడుగుల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తూర్పుబోయమడుగుల పోస్టాఫీసు నందు బీపీఎంగా పని చేస్తున్న అస్మాపై అదే గ్రామానికి చెందిన రమణమ్మ అనే మహిళ తన పాలసీకి సంబంధించి గడువు ముగిసినందున తన నగదు తనకి ఇప్పించాలని బీపీఎం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోలేదని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో ఇటీవల ఉదయగిరి సబ్ డివిజన్ అధికారులు బోయమడుగుల పోస్టాఫీసు నందు విచారణ చేపట్టారు. మంగళవారం నాడు కూడా పోస్టల్ అధికారులు గ్రామంలోని ఫిర్యాదుదారురాలు ఇంటి వద్దకు వచ్చి విచారణ చేసి, రాతపూర్వకంగా నివేదికను సేకరించారు. ఆ నివేదికలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం పోస్టల్ అధికారులు తెలిపారు. ఆ పోస్టాఫీసు పరిధిలో అనేక మంది వివిధ రకాల కంప్లైంట్‌ను బీపీఓపై ఇస్తుండటం కొసమెరుపు. గతంలో ఆమెపై అవినీతి ఆరోపణ ఉన్నతాధికారులు సైతం విచారణ చేసినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సంబంధిత బీపీఓపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## రాజధానిలో 58అడుల శ్రీపొట్టిశ్రీరాములు విగ్రహపర్పాటు హర్షనీయం



**నెల్లూరు, మార్చి18 ప్రభాత వార్త-విద్య** రాష్ట్ర సాధన కోసం శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన ప్రాణత్యాగానికి గుర్తుగా రాష్ట్ర రాజధానిలో 58 అడుల ఆయన బారీ విగ్ర హాన్ని ఏర్పాటు చేయనున్నా మనిరాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించటం హర్షనీయమని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి శేగు షణ్ముగం పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని స్థానిక స్టోన్‌హౌస్‌పేట లోని మహాసభ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా దుతుముఖ్యమంత్రి చంద్రబాబు ఉండవల్లిలోని ఆయన నివాసంలో పొట్టి శ్రీరాములు 124వ జయంతి సందర్భంగా పొట్టి శ్రీరాములు 58 రోజులు చేసిన దీక్షకుగుర్తుగా58 అడుగుల విగ్రహ ఏర్పాటు, స్మృతి వనం ఏర్పాటును కేవలం ఒకే ఏడాదిలో పూర్తిచేయస్తామని హామీ ఇవ్వటం అభినందనీయమన్నారు. అలాగే నెల్లూరు జిల్లాలోని పొట్టి శ్రీరాములు స్వగ్రామం పడమటి పల్లెను ఆదర్శగ్రామంగా ఎంపిక చేసి , నూతన పాఠశాలలు, వైద్యసదుపాయం, ఆయన నివాసాని స్మారక మ్యూజిఎంగా ఏర్పాటుచేస్తామని తెలుపడం గర్వకారణమన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలను భావితరాలకు తెలిసేలా ముఖ్య మంత్రి చంద్రబాబు, డిప్యూటీసిఎం పవన్‌కళ్యాణ్, బిజెపి నేతలు అడుగులు ముందుకు వేయటం శుభపరి ణామన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తాము స్వాగతిస్తున్నామని, తమ ఆర్యవైశ్య ముద్దు బిడ్డ పొట్టిశ్రీరాములుక ఘననివాళి ఇచ్చే విదంగా ఏర్పాటుచేసి కూటమిప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. చీఫ్ ఆర్గనైజర్ కోట గురుబ్రహ్మం మాట్లాడుతు కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉపాధ్యక్షులు మెంటా వీరబ్రహ్మం గుప్తా, ఈసీ సభ్యులు హరికృష్ణ, భవనాసి సురేష్, కన్యకాపరమేశ్వరి దేవస్థానం కార్యదర్శి చిరంజీవి, కోశాధికారి జనార్ధన్, కమిటీ సభ్యులు హజరత్, కోట మధుసూదన్‌రావు, బాబు, ఎంపీ ఆంజనేయులు, మురళీకృష్ణ, వాయుగుండ్ల బ్రహ్మయ్య, తన్నీరు కిషోర్, అశోక్, పివీ శేషారావు, శేషగిరి